

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 37

సహర్

ఉ॥ 04 : 58

## ప్రతి ఒక్కరు ఓటుపై అవగాహన కలిగి ఉండాలి

5కే రన్‌లో జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్




16లో...


నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


బుధవారం 27, మార్చి 2024

16 పేజీలు




- కొనసాగుతున్న స్వీప్ కార్యక్రమాలు
- కీలకం కానున్న యూత్ ఓట్లు
- ముమ్మరంగా ఓటర్ల నమోదు

# ఓటింగ్ శాతం పెంపునకు చర్యలు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల యంత్రాంగం ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించింది. ఒక్కటొక్కటికి ఏర్పాట్లను పూర్తి చేసే పనిలో నిమగ్నమైంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల యంత్రాంగం ఈ సారి ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు చేపట్టింది. శాసనసభ ఎన్నికల కంటే మెరుగ్గా పోలింగ్ శాతం నమోదు అయ్యేలా ఆయా జిల్లా కలెక్టర్‌లు, ఎన్నికల సిబ్బంది ఫోకస్ పెట్టింది. ఈ మేరకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్ణయించి కార్యచరణ ప్రణాళికను రూపొందించింది. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

2వ పేజీలో...




## దొంగల ముఠా

# గుట్టు రట్టు..

- రెండు బైకులు, రూ.2.40 లక్షలు స్వాధీనం
- మీడియా సమావేశంలో డిసిపి రాజేష్‌చంద్ర

**భువనగిరి రూరల్, ప్రభాతవార్త:** రాత్రి సమయాలలో మూసి ఉన్న వైన్ షాపులు టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టయింది. తుర్కపల్లి దుర్గా వైన్స్ చోరీకి సంబంధించిన వివరాలను భువనగిరి డిసిపి కార్యాలయంలో మంగళవారం డిసిపి ఎం.రాజేష్‌చంద్ర పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. డిసిపి తెలిపిన వివరాల ప్రకారం... గత శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో గత శనివారం రాత్రి సమయంలో దుర్గ వైన్స్ షట్టర్ పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులో చోరీకి పాల్పడగా, ఈ సంఘటనపై తుర్కపల్లి ఎస్ఐ తక్యూద్దిన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించగా పోలీసులు గతంలో ఇలాంటి ఘటనలకు సంబంధించి పాల్పడిన నిందితుల వివరాలను సేకరించారు.



ఎంఈఓ కనుసనల్లోనే జరిగినట్టు ఆరోపణలు...!

# పేపరు లీ కేజీలో ప్రైవేట్ యాజమాన్యాల హస్తం...!

**మిర్యాలగూడ, ప్రభాతవార్త :** కంచె చేను మేసిన చందంగా మారింది మిర్యాలగూడ విద్యాశాఖ అధికారుల పనితీరు..పదోతరగతి విద్యార్థుల ప్రతిభకు గీటురాయిగా ఎస్ఎస్‌సి బోర్డు నిర్వహిస్తున్న వార్షిక పరీక్షలను ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులతో కుమ్మక్కై అయిన మిర్యాలగూడ ఎంఇఓ మాస్‌కాపింగ్‌ని ప్రోత్సాహిస్తున్నట్లు అరోపణలు వస్తున్నాయి. ఏండ్ల తరబడి ఇక్కడే పనిచేస్తుండడంతో ఇక్కడ పాఠశాలల యాజమాన్యం డబ్బుతో లొంగదీసుకుంటున్నారు.



2లో...

## పల్లెల్లో మద్యం జోరు

9లో...

- నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు
- అధిక ధరలకు విక్రయాలు
- తెల్లవారేసరికి తెరిచి పెడుతున్న బెల్టు షాపులు



**ప్రభాతవార్త - బీబీనగర్ :** బెల్టు షాపుల దందా మూడు పూలు.. ఆరు కాయలు అన్న చందంగా సాగుతుంది. గ్రామాలన్నీ మత్తు భారీన పడి చిత్తవుతున్నాయి. నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. బీబీనగర్ మండలంలో బెల్టు దుకాణాలు పట్టుగొడుగుల్లా వెలుస్తున్నాయి. చీకటి పడిందంటే చాలు పల్లెల్లోని బెల్టు షాపుల వద్ద మందు బాబులు బారులు తీరుతున్నారు. బీబీనగర్ మండలంలో 34 గ్రామ పంచాయతీలు, దాని అనుబంధ గ్రామలాలు ఉన్నాయి. మండల కేంద్రంతో పాటు కొండమడుగు, కొండమడుగు మెట్టు, వెంకిర్యాల, బట్టుగూడెం గ్రామాల్లో మద్యం దుకాణాలను ప్రభుత్వం మంజూరు చేసింది.

2లో...

# ఓటింగ్ శాతం పెంపునకు చర్యలు

మొదటి పేజీ తరువాయి

నల్గొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు నియోజకవర్గాలు, సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు మొత్తంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరించారు. నియోజకవర్గాల వారీగా వీటిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు సైతం చేపడుతున్నారు. మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ఓటు హక్కు కలిగిన వారంతా ఓటు వేసేలా, ఓటు ప్రాధాన్యతను ఓటర్లకు వివరించి ఓటింగ్ శాతం పెంపే లక్ష్యంగా అధికారులు స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై దృష్టి సారించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆలేరు, భువనగిరి, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి, నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్, మునుగోడు నియోజకవర్గాలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్నాయి. శాసనసభ ఎన్నికల్లో అధికంగా మునుగోడు నియోజకవర్గంలో 91.89 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. అతి తక్కువగా నల్గొండ నియోజకవర్గంలో 81.60 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు మాత్రమే ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. అతి తక్కువగా ఓటింగ్ నమోదైన నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. కరపత్రాలు, గోడపత్రికలను ఆయా జిల్లా కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. గ్రామాలు, పట్టణాల్లో సైతం వీటిని ఆవిష్కరించి ఓటింగ్ శాతాన్ని పెంచనున్నారు. ఇదిలా ఉండగా ... లోక్‌సభ ఎన్నికల్లో యూత్ ఓట్లు కీలకం కానున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం కొత్తగా ఓటర్ల నమోదుకు ధరఖాస్తుకు గడువును పెంచడంతో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఓటర్లు పెరగనున్నారు. 2024, ఏప్రిల్ 01 నాటికి 18 ఏండ్లు నిండిన వారందరికి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చింది. ఏప్రిల్ 15 వరకు ధరఖాస్తులు చేసుకోవచ్చునని ప్రకటించడంతో యూత్ ఓటర్లు పెరిగే అవకాశం ఉంది. సూర్యాపేట జిల్లాలో ఓటర్ల తుదిజాబితా ప్రకారం 9,96,640 మంది ఓటర్లు నమోదు అయ్యారు. వీరిలో 18 నుంచి 39 ఏండ్ల వయస్సు ఉన్న 4,97,530 మంది ఉండగా మొత్తం ఓటర్లలో 49.92 శాతం యువ ఓటర్లే ఉన్నారు. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటములు యూత్ ఓట్లపైనే ఆధారపడి ఉంది. అభ్యర్థుల గెలుపు ఓటములను యూత్ ఓట్లు నిర్ణయించనున్నాయి. ఈ క్రమంలో ఆ ఎన్నికల్లో పోటీ చేసే ఆయా పార్టీల అభ్యర్థులు యూత్‌ను ఆకర్షించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నారు. యూత్‌ను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏప్రిల్ 15 వరకు కొత్తగా ఓటర్ల నమోదు చేసుకునేందుకు ధరఖాస్తులు చేసుకునే అవకాశం ఉండడంతో గ్రామాల్లో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్‌ను చైతన్యపరుస్తున్నారు. ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. మరో వైపు బీఎల్‌వోలు కూడా యూత్‌కు ఓటర్ల నమోదుపై అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా పీవో, ఏపీవోలకు మొదటి ర్యాండమైజేషన్‌ను పూర్తి చేశారు. వారికి ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ ఇవ్వనున్నారు. సూర్యాపేట జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 5,664 మంది సిబ్బందిని నియమించారు. ర్యాండమైజేషన్ మొదటి సారి పూర్తి అయ్యింది. మరో రెండు దఫాలు ర్యాండమైజేషన్ చేపట్టనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఎన్నికల సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు సమాయత్తం చేస్తున్నారు మరోవైపు పోలీసులు, ఎన్నికల అధికారులు వాహనాల తనిఖీని ముమ్మురం చేశారు. అంతర్రాష్ట్రీయ చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా ఉంచారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది.

# పల్లెల్లో మద్యం జోరు

మొదటి పేజీ తరువాయి

వాటితో పాటు మద్యం ప్రియులకు పర్మిట్ రూములను సైతం ఏర్పాటు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూముల నిర్వాహణ కొనసాగుతుంది. పర్మిట్ రూముల నిర్వాహణ వసతులు అంతంత మాత్రమే ఉంటున్నాయి. ఇది ఇలా ఉండగా మద్యం దుకాణాల నుండి కొంత మంది సిండికేట్‌గా మారి మద్యం దుకాణాలు లేని గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వాహకులు మద్యంను సరఫరా చేస్తున్నారు. గ్రామాల్లో ఉదయం 5 గంటల నుంచే మద్యం ప్రియుల కోసం బెల్టు షాపులు తెరిచి పెడుతున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్, పోలీసు అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.

### మత్తుల్లో ఘర్షణలు..

ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ మండల వ్యాప్తంగా బెల్టు షాపులు పుట్టుకొస్తున్నాయి. పల్లెల్లో సమయానికి తాగునీరు లభించకపోయినా మద్యం మాత్రం అందుబాటులో ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. గల్లీకో బెల్టు దుకాణాలు కావడంతో రాత్రి వేళల్లో గొడవలు ఎక్కువగా అవుతున్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్ధరాత్రి దాటాక కూడా మద్యం బెల్టు షాపుల్లో అందుబాటులో ఉండటంతో ముఖ్యంగా యువత మద్యం మత్తుల్లో చిత్తవుతున్నారు. మద్యం బారిన పడి యువత జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఇటీవల జరిగిన బైక్ దొంగతనాలు దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. హోళీ పండుగ సదర్భంగా పలు గ్రామాల్లో చిన్నపాటి గొడవలు జరగడానికి కారణం కూడా బెల్టు షాపులు కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### రూ.20 నుంచి రూ.40 వరకు అధిక ధరలు..

మండలంలో బెల్టు షాపుల యాజమానులు ఇష్టం వచ్చిన ధరలకు మద్యాన్ని విక్రయించిన ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. బీరు సీసాపై సుమారు రూ.20 నుంచి రూ.30 వరకు, బ్రాందీ పై రూ.20 నుంచి రూ.40 వరకు అధికంగా విక్రయిస్తున్నారు. వైన్ షాపుల్లో లేని బ్రాండ్లు బెల్టు సాపుల్లో ఉండటం గమనార్హం. వేసవి కాలంలో మద్యం దుకాణంలో దొరకని చల్లని బీర్లు బెల్టు షాపుల్లో అందుబాటులో ఉంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారు. బెల్టు షాపు యాజమాన్లు, ఎన్నికల సమయంలో పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టు దుకాణాలను ఎలా అరికడతారో, అదే విధంగా కఠినంగా వ్యవహరిస్తే గ్రామాలు బాగుంటాయని మహిళలు అంటున్నారు.

### హోళీ రోజు రెండింతల ధరలతో అమ్మకాలు..

హోళీ వేళ గ్రామాల్లో మద్యం విచ్చల విడిగా లభ్యమైంది. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి మంగళవారం ఉదయం వరకు మద్యం విక్రయాలను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు లేక చేయకుండా మద్యం అమ్మకాలు మాత్రం ఆగడం లేదు. బెల్టు షాపుల ద్వారా విక్రయాలు జోరుగా సాగాయి. హైదరాబాద్ శివారు మండలం కావడంతో హైదరాబాద్ నుంచి మద్యం ప్రియులు గ్రామలా బాట పట్టారు. రెండింతల ధరలు పెట్టి చాలా మంది కొనుగోలు చేశారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం రాత్రి వరకు పెద్ద ఎత్తున అమ్మకాలు సాగాయి. బహిరంగంగా విక్రయాలు జరిపిన ఆ వైపు పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పెట్టడంతో పాటు మద్యం ప్రియుల ఆరోగ్యాలను కాపాడాలని, ఆ దిశగా బెల్టు షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

# దొంగల ముఠా గుట్టు రట్టు..




మొదటి పేజీ తరువాయి

పోలీసుల దర్యాప్తులు భాగంగా కామారెడ్డి పట్టణానికి చెందిన పిన్నోజు రవి గతంలో వైన్స్ చోరీలకు పాల్పడుతుండడంతో పాటు పలు రకాల దొంగతనాలకు పాల్పడటంతో 13 కేసులలో జైలు శిక్ష అనుభవించాడు. రవి కరీంనగర్ జైలులో శిక్ష అనుభవిస్తుండగా 2023 డిసెంబర్ 5వ తారీఖున మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దుండిగల్ మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన బైరప్ప గారి హరీష్ కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ పిఎస్ పరిధిలో ఒక చోరీ కేసులో కరీంనగర్ జైలుకు తరలించారు. వీరిద్దరి పరిచయం జైలులో ఏర్పడి కలిసి చోరీలకు పాల్పడాలని నిర్ణయించుకున్నారు. జైలు నుండి విడుదల అయ్యారు. కాగా అక్కడి నుంచి వచ్చిన తరువాత రాజాపేటలోని ఒక వైన్స్‌లో చోరీకి పాల్పడ్డారు. ఆ కేసులో నల్గొండ జైలుకు వెళ్లారు. అక్కడినుండి వచ్చి యాదాద్రి జిల్లా మోత్కూరు మండల మునిపట్ల గ్రామానికి చెందిన శాఖాపురం నవీన్, సిద్దిపేట పట్టణానికి చెందిన చెప్యాల నరసింహులు సహాయంతో తుర్కపల్లి దుర్గా వైన్స్‌లో చోరీకి పాల్పడి రూ.3,40,000 నగదుతో పాటు 8 మద్యం ఫుల్ బాటిల్‌లను అపహరించినట్లు డీసీపీ వెల్లడించారు. చోరీకి పాల్పడ్డ ప్రదేశం వద్ద సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి గాలింపు చర్యలు చేపట్టినట్లు, ఈ క్రమంలో నిందితులు 2 ద్విచక్ర వాహనాలపై జగదేవపూర్ వైపు వెళుతుండగా పోలీసులు వాసాలమర్రి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు అనంతరం వెహికల్ చెక్ అప్ నిర్వహిస్తున్న సమయంలో సోమవారం సాయంత్రం కనిపించడంతో అనుమానం వచ్చి వారిని అదుపులో తీసుకొని విచారించగా ఆ విచారణలో నలుగురు నిందితులు ఆ చోరీకి పాల్పడినట్లు అంగీకరించారని వెల్లడించారు. వీరి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు, రూ.2,40,000లను 80 శాతం డబ్బులు రికవరీ చేసినట్లు భువనగిరి డిసిపి ఎం.రాజేంద్ర వెల్లడించారు. ఇలా వరుస చోరీలపై పాల్పడుతున్న ఏ 1, ఏ 2ల ఇద్దరిపై పిడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని అన్నారు. సీసీ కెమెరా ద్వారానే ఈ కేసును త్వరగా చేదించినట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని వైన్స్ యజమానులకు జాగ్రత్త వహించి, ప్రతి వైన్ షాపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వ పరంగా ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించి, అప్రమత్తంగా ఉండాలని, సిసి ఫుటేజ్‌ల ద్వారా దొంగతనాలు అరికట్టేందుకు సులభంగా ఉంటుందని ఆయన మీడియా ద్వారా తెలిపారు. ఈ దొంగతనానికి చేదించడానికి చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులకు ప్రశంస పత్రాలను భువనగిరి డిసిపి ఎం.రాజేష్ చంద్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, యాదాద్రి ఏసీపీ రమేష్‌కుమార్, యాదగిరిగుట్ట రూరల్ సిఐ కొండల్‌రావు, తుర్కపల్లి ఎస్సై మహమ్మద్ తక్కియోద్దీన్, సిబ్బంది శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, రవి నాయక్, నిరంజన్, శివకుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేపరు లీ కేజీలో ప్రైవేట్ యాజమాన్యాల హస్తం...!

మొదటి పేజీ తరువాయి

ఇదే అదునుగా కొందరు ప్రైవేట్ పాఠశాలల యాజమానులు అధిక గ్రేడ్‌ల కోసం డబ్బులిచ్చి పరీక్ష సమయానికి ఎగ్జామ్ పేపర్‌లు తెప్పించుకుంటున్నారు. ఇందుకు ఎంఇఒ పూర్తి సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మిర్యాలగూడలో 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీరిలో 2692 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.

### నాదృష్టికి రాలేదు: ఎంఇఒ బాలాజీనాయక్

మిర్యాలగూడ పట్టణంలోని వైదేహి వెంచర్ కేంద్రంగా పదోతరగతి పరీక్ష పేపర్లు లీకేజీ అవుతున్న విషయం నా దృష్టికి రాలేదు. విచారించి వాస్తవం అని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటా..

### అధికారుల అండదండలతో పేపర్లు లీకేసి..ఖమ్మంపాటి శంకర్

విద్యాశాఖ అధికారుల అండదండలతోనే మిర్యాలగూడలో పదోతరగతి పరీక్ష పేపర్లు లీకవుతున్నాయి. కొందరు ప్రైవేట్ స్కూళ్ల యాజమానులు అధిక గ్రేడ్‌ల కోసం డబ్బులిచ్చి పేపర్‌లు తెప్పించుకుంటున్నారు. ఇది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నష్టం కలిగిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్, డిఈఓలు స్పందించి పేపర్ లీకేజీ బాధ్యతలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు చేనేత శాలువాతో సత్కారం



రాజాపేట ప్రభాతవార్త: మండలంలోని పలువురు విలేకరులు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు చేనేత శాలువాతో సత్కరించారు. భువనగిరి న్యూ దీప్తి హోటల్‌లో ప్రజా పాలనకు వంద రోజులు ప్రజా నాయకునికి 100 ప్రశ్నలు అనే ఆలేరు నియోజకవర్గస్థాయి విలేకరుల సమావేశం జరిగిన అనంతరం బీర్ల ఐలయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, తిప్పారం కనకయ్య, చిన్నం బాలరాజు, భూపతి శ్రీనివాసులు, బీర్ల బాలకిషన్, లాగూర్ హిమ్మత్ సింగ్, మహమ్మద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట మండలం బీజేపీ జనరల్ సెక్రెటరీగా గుజ్జ రామచంద్రం



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు మండల కమిటీ నియమిస్తు గుజ్జ రామచంద్రం ని మంగళవారం జనరల్ సెక్రెటరీగా నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుజ్జ రామచేంద్రం మాట్లాడుతూ.. పార్టీ తనపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలుపుతూ పార్టీకి పూర్తి స్థాయిలో సేవలందిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భోనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజాపేట టౌన్ ప్రసిడెంట్ ఎర్రగోలు వినోద్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి బూర్గు శేఖర్ రెడ్డి, రఘునాధపురం గ్రామ శాఖ అధ్యక్షులు కటకం నగేష్, రమేష్ నాయక్, భీమనపల్లి రమేష్ పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో అభాగ్యులకు నూతన వస్త్రాల పంపిణీ

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త




చౌటుప్పల్‌లోని అమ్మా..నాన్న అనాధ ఆశ్రమంలోని అభాగ్యులకు రెలియబులే ట్రస్ట్ డైరెక్టర్ రవి సమకూర్చిన నూతన వస్త్రాలను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలకు సేవ చేయడం పూర్వ సమ్మ సుకృతమన్నారు. రూ.10 లక్షలతో నూతన వస్త్రాలను సమ కూర్చి అభాగ్యులకు అందించడం పట్ల ట్రస్టు డైరెక్టర్ రవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, సుర్వి నర్సింహాగౌడ్ తదితరులున్నారు.

## ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో జల సేకరణ వారోత్సవ వేడుకలు

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త



జల సేకరణ వారోత్సవ వేడుకలను ట్రినిటీ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని నిర్వహించారు. మంగళవారం హైద్రాబాద్‌లోని మహానగర నీటి పారుదల, శివేజ్ బోర్డు సంస్థ నిర్మించి నిర్వహిస్తున్న వాటర్ హార్వెస్టింగ్ టీం పార్కులో 40 రకాలుగా వాన నీటిని ఒడిసిపట్టే అక్కడనే భూమిలోకి ఇంకే విధంగా భూమి యొక్క లభ్యతను, నీటి లభ్యతను పెంచే విధంగా ఉన్న ఈ 40 రకాల ఇనుకుడు పద్దతులను రాష్ట్ర ఇనుకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ, జల వనరుల జనరల్ మేనేజర్ ఎస్.హరిక్రిష్ణలు విద్యార్థులకు వివరించారు. నీటి సేకరణ ఇంట్లో చేపట్టే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యర్కమంలో గాంధీ గ్లోబల్ వైస్ చైర్మన్ నాయాల ప్రభాకర్‌రెడ్డి, ట్రినిటీ విద్యా సంస్థల ప్రిన్సిపల్, డైరెక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కెవిపి.కృష్ణారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆశాజ్యోతి ధర్మభిక్షం

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త




నమ్మిన సిద్దాంతాలకు కట్టుబడి, పీడిత ప్రజల విముక్తే లక్ష్యంగా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత బొమ్మగాని ధర మ్రభిక్షం అని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. ధర్మభిక్షం 13వ వర్ధంతి వేడుకలను మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడత రామలింగం, కొండూరు వెంకటేశం, బద్దుల సుధాకర్ యాదవ్, టంగుటూరి రాములు, నీళ్ల భిక్షపతి, రొండి నర్సింహా, దాసరి యాదయ్య, దాసరి కృష్ణ

## వృద్ధురాలి మెడలో నుంచి బంగారు చైన్ అపహారణ

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త

కొడుకు కోసం వచ్చి తల్లి మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసును అపహారించుకెల్లిన సంఘటన సోమవారం తంగడపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితులురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తి ఒక్కరు తంగడపల్లిలోని తాము నివాసం ఉంటున్న వినాయక నగర్ కాలనీని రాచకొండ పుష్పమ్మ ఇంటికి వచ్చాడు. తన కుమారుడు గిరి గురించి అడిగారు. అతను షాపు వద్ద ఉన్నాడని తెలిపానని, తన పక్క పోర్షన్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ఆమె అటుగా ఎందుకు వెళ్తున్నామని అడుగుతున్న తరుణంలో ఒక్క సారిగా ఆమె మెడలో ఉన్న 3 తులాల బంగారు గొలుసును అపహారించుకుని వెళ్లాడు. అదే సమయంలో పక్క ఇంటి వరైన దాసోజు స్వప్న అతడిని పట్టుకునే ప్రయత్నం చేయగా వెంట తెచ్చుకున్న మోటార్ సైకిల్‌పై బొడ్రాయి ప్రాంతంలో తప్పించుకుని వెళ్లిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు బాదిత మహిళ రాచకొండ పుష్పమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు.

## ఘనంగా ధర్మభిక్షం వర్ధంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 26 ప్రభాతవార్త

నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్ 13వ వర్ధంతి వేడుకల సందర్భంగా మంగళవారం నారాయణపురంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరిగౌడ్, మాట్లాడుతూ అర్హులైన గీత కార్మికులకు పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేసి ఆదుకోవాలన్నారు. ధర్మ భిక్షం గీత పనివారుల కోసం చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు నీళ్ల గాలయ్య, పాలకుర్ల యాదయ్య, మొగుదాల సత్తయ్య, నీళ్ల యాదయ్య, పాలకుర్ల స్వామి, అయిటిపాముల అంజయ్య, బొమ్మగాని చంద్రయ్య, పెద్దగోని విష్ణు, నాతి సత్తయ్య, బద్దం యాదయ్య, పల్లె రాములు తదితరులున్నారు.

## మూత్ర శాలల కోసం ఎంపిడిఓకు వినతి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 26 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయనపురం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మూత్ర శాలలు లేక విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బందులకు గురౌతన్నారని, మెరుగైన సౌకర్యం కల్పించేలా తక్షణం నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ పాఠశాల విద్యార్థులు ఎంపిడిఓకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు సాయి వర్ధన్‌కుమార్, మేకని శివసాయి, మల్లేపల్లి అశ్విత్‌రెడ్డి, తెలు హనుమాన్, బొడిగె వివేకానంద, విడం చంద్రశేఖర్ తదితరులున్నారు.

## జాతీయ స్థాయి పోటీల క్యాంపుకు వీఎస్‌అర్ విద్యార్థిని

హాలియా, ప్రభాతవార్త. మార్చి 26:



హాలియా మున్సిపాలిటీలోని వీఎస్‌అర్ పాఠశాలకు చెందిన ఎమ్.డి. అప్సా జాతీయ స్థాయి పోటీల క్యాంపుకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య తెలిపారు. ఈనెల 31వ తేదీ నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో మన తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో కూడా పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## హాలియా మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లకు సన్మానం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 26:



హాలియా మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్‌యడవల్లి అనుపమ నరేందర్, వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళఅంజనేయులను బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ లను శాలువాలతో, పూల మాలలతో ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్‌మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బుర్రి రాంరెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, షేక్ ముస్తాఫా, కూన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, గజ్జల శివానందరెడ్డి, ఇస్త్రం లింగస్వామి, గడ్డం సజ్జన్, నెమలి శ్రీధర్‌రెడ్డి, పాతనబోఇన కోటేష్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మభిక్షం వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత బొమ్మగాని ధర మ్రభిక్షం 13వ వర్ధంతి వేడుకలను మంగళవారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఉమ్మడి నల్లగొండం జిల్లాలో గౌడ పనివారులు, గౌడ వృత్తిదారులకు చేసిన సేవలను కొని యాడారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. గౌడ సంఘం మండల అద్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి తోర్పు నూరి వెంకటేశంగౌడ్, మాజీ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, ఊడుగు మల్లేశంగౌడ్, కాసుల వెంకటేశగౌడ్, మును కుంట్ల సత్యనారాయణగౌడ్, ఉష్కాగుల నాగరాజుగౌడ్, పాలకుర్ల స్వామిగౌడ్, చెరుకు శివగౌడ్, సత్యనారాయణ గౌడ్, వర్కాల రవిగౌడ్ తదితరులున్నారు.

## పున్న కైలాష్ నేతకు భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 26 ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పున్న కైలాష్ నేతకు భువనగిరి పార్లమెంట్ సీటు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ కైసర్ కోరారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రాంతంలోని బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి తెలంగాణ కోసం ఉద్యమాలను నిర్వహించిన నాయకుడు కైలాష్ అన్నారు. గత 10 ఏళ్ల నుంచి కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉద్యమాలను నిర్వహించాడని, అలాంటి వ్యక్తి సేవలను పరిగణలోకి తీసుకుని పార్లమెంట్ సీటు కేటాయించాలన్నారు.



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF.No: 436 OF 2022
BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, SANTHOSH NAGAR BRANCH, represented by its Foreman/Branch Manager. ......Disputant
and
Mr.P.Sai Kumar & Others ..OPPONENTS
5. Mr.Sikilambatla Kashi Prasad S/o S.Sathyanarayana, DOB: 21/08/1978, W/As:Excise Head Constable, Emp.Code: 1905774, Proh & Excise Station, Bhongir Yadadri Bhongiri Dist-508116., R/o H.No:6-3-333, Gandhi Nagar, Rama Giri, Nalgonda-500070.Mob. No.9848071984.
Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,85,497/- (Rupees One Lakh Eighty Five Thousand Four Hundred Ninety Seven only) same is posted to **04/04/2024** to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 pm If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will beheard and decided exparte..
// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
Sd/- FOREMAN / SR. BRANCH MANAGER FOR DISPUTANT COMPANY
Hyderabad
Date:

# సేంద్రియ విధానాలపై క్షేత్ర పర్యటన

*నడిగూడెం,మార్చి 26,(ప్రభాతవార్త) :*
మండలంలోని సిరిపురం, నడిగూడెం గ్రామాలలో సమీకృత సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర పర్యటన నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్త ఏ.కిరణ్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ సమేతి వ్యవసాయ శాఖ ఆర్థిక సహాయంతో కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రియ వ్యవసాయంపై ఏడు రోజుల పాటు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మండలంలో క్షేత్ర పర్యటన నిర్వహించినట్లు కిరణ్ తెలిపారు. 1.5 ఎకరంలో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ ఉద్యాన పంటలు, గొర్రెలు, గడ్డిజాతి పంటలు పండ్ల తోటలలో సమగ్ర సేంద్రియ వ్యవసాయ విధానాలను పాటించి రైతులకు ఆదాయాన్ని పెంచవచ్చునని అన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి స్థాయి సలహాలు, సూచనలు ఇచ్చారు. జీవామృతం, ఘణజీవామృతం, వేస్ట్ డికంపోజర్, వర్మికంపోస్టు తయారు చేసుకుని వాడడంతో పెట్టుబడులు తగ్గించుకుని భూసారం పెంచుకోవచ్చునని అన్నారు. సేంద్రియ పద్ధతులతో వివిధ రకాల కషా యాలతో పలు రకాల చీడపీడలను నివారించవచ్చునని అన్నారు. క్షేత్రంలో చేసే సేంద్రియ పద్ధతులను అభ్యుదయ సేంద్రియ రైతు శేషుకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రామారావు, భూపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.







# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

–త్రిపురవరం ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి లక్ష్మి ప్రసన్న



*అనంతగిరి ప్రభాతవార్త:*
రంగయ్యగూడెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ.. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల జ్వరాలతో జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు అధిక ఎండ తీవ్రత ఉంటుందని, కావున ఈ సమయంలో ఎక్కువ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కాటన్ దుస్తులు వొదులుగా ఉండేవి ధరించాలని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని తెలిపారు. ఇంటింటి సర్వే గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నట్లు మంగవారం ప్రత్యేకగా ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో ఎవరైనా అనుమానితులు ఉంటే గుర్తించి వైద్యం చేయడానికి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరికైనా వైద్య సహాయం కావాలంటే స్థానిక ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలని, లేదా వైద్యాధికారికి నేరుగా తెలియజేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సురేందర్, సూపర్వైజర్ విజయ్‌కుమార్, ఆరోగ్య కార్యకర్తలు శ్రీదేవి, కృష్ణమూర్తి, ఆశాలు ఉమ, సుజాత, సైదమ్మ పాల్గొన్నారు.

# కార్మికులకు అండ సిఐటియు జెండా

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*
పట్టణంలోని కూరగాయల మార్కెట్ హమాలి కార్మికుల నూతన వేతన ఒప్పందం గడువు ముగిసి వారం రోజులైన నేటికీ యాజమాన్యం చర్చలకు రాకపోవడంతో విధులు పరిష్కరించి మంగళవారం ఉదయం మెరుపు సమ్మె చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు మాట్లాడుతూ.. దేశంలో రాష్ట్రంలో నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు పెరుగుతున్న హమాలీ కార్మికుల రోజువారి కూలీ పెరగడం లేదన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అగ్రిమెంటు రేట్ల ప్రకారమే కార్మికులు కూలి రేట్లు తీసుకుంటున్నారని, అదనంగా యాజమాన్యం ఒక్క రూపాయి కూడా చెల్లించరని, ఈ పరిస్థితులలో కార్మికులు అగ్రిమెంట్ చేయమని అడిగినందుకు వారు స్పందించకపోవడంతో ఎగుమతి దిగుమతి చేసే కూరగాయల లారీల లోడ్లను ఆపుచేసి సమ్మెకు దిగాల్సి వచ్చిందని, ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ఏ ఒక్కరినీ మార్కెట్‌లోకి రానివ్వకుండా అడ్డుకొని సమ్మె చేశామని వారన్నారు. కార్మికులు సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు సిఐటియు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని వారన్నారు. అనంతరం కొంతమంది యజమానులు జోక్యం చేసుకొని రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించడం జరిగిందన్నారు. వారు ఈ కార్యక్రమంలో ఏసోబు, శ్రీనివాసు, కొండలు, శరభంద రెడ్డి, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. చర్చలు వారానికి వాయిదా వేయడం జరిగింది.



# వైభవంగా శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి కళ్యాణ మహోత్సవం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*
మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి కళ్యాణ మహోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా స్వామివారిని పెళ్లి కుమారుడిగా గరుడ వాహనంపైన ముస్తాబు చేసి, అమ్మవార్లను పెళ్లి కూతురులుగా అలంకరించి పల్లకిలో వేంచింపచేసి దివిటీ ఉత్సవం, ఎదురుకోలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు స్వామి యొక్క వైభవాన్ని అమ్మవార్ల యొక్క విశేషాలు ప్రవచనం ద్వారా వివరించారు. అనంతరం కళ్యాణ మండపానికి చేరుకున్న స్వామివారు అమ్మవార్లకు తిరుకళ్యాణ మహోత్సవం జరిపారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, పట్టువస్త్రాలు సమర్పణ, జీలకర్ర బెల్లం, ఆభరణాల సమర్పణ, మాంగల్యధారణ, ముత్యాల తలంబ్రాలు వంటి వైదిక క్రతువులను వేద మంత్రాలతో అర్చకులు విష్ణువర్ధన ఆచార్య, రాకేష్ శర్మ, రామకృష్ణ ఆచార్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు జ్యోతి, దేవాలయ చైర్మన్ వెంకటేశ్వరరావు సంధ్య, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ గురవమ్మ, దేవాలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీధర్, సురేష్, పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీ

*నడిగూడెం,మార్చి 26,(ప్రభాతవార్త) :*
లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మండలంలో ఒకవైపు పోలీసులు, మరోవైపు ఎన్నికల యంత్రాంగం వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ఖమ్మం జిల్లా సరిహద్దు కావడంతో చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు వేగవంతం చేశారు. మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో పోలీసులు ఎన్నికల యంత్రాంగం వచ్చి వెళ్ళే వాహనాలను ఆపుతూ తనిఖీలు చేస్తున్నారు. ఏ మాత్రం అనుమానం వచ్చినా వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు వేగవంతం చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కేంద్ర బలగాలతో స్థానిక పోలీసులు కవాతులు కూడా నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా ఉంచారు. సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఇప్పటికే నుంచే చర్యలు తీసుకుంటున్నారు.

# పంపిణీ చేయని రెండవ విడత గొర్రెలు

*నడిగూడెం,మార్చి 26,(ప్రభాతవార్త) :*
గత ప్రభుత్వం రెండవ విడత గొర్రెలను పంపిణీ చేయకపోవడం అన్యాయమని, ఏండ్ల తరబడి గొర్రెల కాపరులు ఎదురుచూస్తున్నారని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. రైతుల వాటాలో భాగంగా బ్యాంకుల్లో పైకాన్ని డిపాజిట్ చేసి సంవత్సరాలు గడుస్తుందని అన్నారు. శాసనసభ ఎన్నికల ముందు రెండవ విడత గొర్రెలు పంపిణీ చేస్తామని, అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చి మొండిచెయ్యి చూపిందన్నారు. గొర్రెల పంపిణీలో అవకతవకలు చోటుచేసుకున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. గొర్రెల కాపరులు మాత్రం గొర్రెల పంపిణీకి ఎదురుచూడక తప్పడం లేదు. తమ వాటా కింద చెల్లించిన పైకం బ్యాంకు డిపాజిట్లోనే ఉందని గొర్రెల కాపరులు పేర్కొంటున్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికల కమీషన్ నుంచి పర్మిషన్ తీసుకుని అయినా గొర్రెలను పంపిణీ చేసి గొర్రెల కాపరులను ఆదుకోవాలని కోరారు.

# ప్రశాంతంగా పది పరీక్ష

–పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

*నడిగూడెం,మార్చి 26,(ప్రభాతవార్త) :*
మండల కేంద్రమైన నడిగూడెంలో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను మంగళవారం అధికారులు తనిఖీ చేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల, బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్, తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్ తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో 141 మంది విద్యార్థులు బాలుర ఉన్నత పాఠశాలలో 157 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన భౌతికశాస్త్రం పేపర్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఛీఫ్ సూపరింటెండెంట్‌లు ధనవిజయలక్ష్మి, శోభన్‌బాబు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు నాగరాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే మృతి

*మునగాల ప్రభాతవార్త:*
రోడ్డు ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆకుపాములలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట ఫంక్షన్‌కి పోయి వస్తూ తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో ఆకుపాముల గ్రామ శివారులో ట్రాక్టరన వెనుక నుండి ఢీకొట్టడంతో బైక్ పైన ఉన్నటువంటి తల్లికొడుకు అక్కడికక్కడే మృతి చెందారు. వీరు మేళ్లచెరువు మండలం కంది బండ గ్రామానికి చెందిన వారిని తమ్మురపు రంబాయమ్మ(40) తమరు వెంకట నరసయ్య(20) అక్కడికక్కడే వచ్చిందన్నట్లు ఎస్సై అంజిరెడ్డి తెలిపారు.



# క్రైస్తవుల ర్యాలీని అడ్డుకుని బైబిల్ కాల్చినవారిని అరెస్టు చేయాలి

చింతపల్లి,26,మార్చి,ప్రభాతవార్త:

ప్రపంచ మానవాళి పాప పరిహారార్థ నిమిత్తం సిలువలో తన ప్రాణాలను అర్పించిన ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని చింతపల్లి చౌరస్తాలో 24వ తేదీన క్రైస్తవుల పండుగ మట్టల ఆదివారాన్ని పురస్కరించుకుని ఏసు క్రీసునత ప్రభువు యేరుషలేములోకి ప్రవేశించిన శుభ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవుల గుడ్‌ఫ్రైడేకు ముందుక వచ్చే ఆదివారంను మట్టల ఆదివారంగా ఏసు క్రీస్తు ఊరేగింపు సాదృశ్యమైన ఒక క్రైస్తవ మత ఆధ్యాత్మిక ర్యాలీ నిర్వహించిన సువారనత ర్యాలీ ప్రార్థనలో భాగంగా క్రైస్తవ సోదరులు సువార్త కరపత్రాలు,బైబిల్ పంపిణీ కార్యక్రమం పోలీస్ అధికారుల అనుమతితో రాజ్యాంగ మత స్వేచ్ఛ మత ప్రచార హక్కులో భాగంగా జరిగిన యేసుక్రీస్తు సువార్త ర్యాలీని కొందరు హిందూ మత వాదులు అడ్డుకుని ధౌర్జన్యంగా అడ్డగించి క్రైస్తవుల మత గ్రంథం బైబిల్‌ను కాల్చి వేశారు.అలాంటి దశ్చర్యలను ఖండిస్తూ చింతపల్లి గ్రామ క్రైస్తవులు ,దేవరకొండ పాస్టర్ ఫెల్లోషిప్ ,రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ,భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ సభ్యులు దోషులను కఠినంగా శిక్షించాలని మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం బైబిల్ కాల్చిన ప్రదేశంలో



అంబేద్కర్ విగ్రహ సమీపంలో నిరసన వ్యక్తం చేసి,దోషులను త్వరగా గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కె.దేవదాస్,ఎర్ర జగన్,బాస్కర్,ములకల(భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ ఫౌండర్ ప్రెసిడెంట్ మార్క్ బాబు,(యాదార్థ నాది టీవి), బెజవాడ రవికుమార్, దానియేల్ రాజు,అననీయచ నరేష్,ఎలీషా,దేవయ్య, వెంకటయ్య, మద్దెల అరుణ్‌కుమార్,విజయ్‌భాస్కర్, తోట నరసింహులు, పాలమాకుల మధు,మాతంగి స్వరాజ్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## పోషకలోపం ఉన్న చిన్నారులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

...సిడిపివో లావణ్యకుమారి

**చింతపల్లి,26,మార్చి,ప్రభాతవార్త:** పోషకలోపం ఉన్న చిన్నారులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఎత్తు బరువులో మార్పు వచ్చేలా కృషి చేయాలని సిడిపివో లావణ్యకుమారి అన్నారు. చింతపల్లి మండల అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ అంగాన్వడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసే బాలామృతం,గుడ్లు పంపిణీ చేయాలని, పోషకలోపం ఉన్న చిన్నారులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఎత్తు బరువులో మార్పు వచ్చే విదంగా కృషి చేయాలని అన్నారు.నెలనెలా వారి ప్రగతిని పోషణ ఆప్‌లో నమోదు చేయాలని సూచించారు. గర్భిణీ, బాలింతలకు ఒక్కపూట సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందజేయాలని తెలిపారు.



అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు,రికార్డుల నిర్వహణ, అంగన్వాడీ టీచర్ల పనితీరును అభినందించి సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ పిల్లలకు పలకులు అలంపల్లి సంతోష్ జయశ్రీలు డొనేట్ చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆర్.పద్మావతి,అంజలి, వి.పద్మావతి,ఆయా సల్మాబేగం, తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతి

చండూరు,26,మార్చి,ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సమరయోధుడు,మాజి పార్లమెంటు సభ్యుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 13 వర్ధంతిని వర్ధంతి చండూరు మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన గీత కార్మికులకోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. పలువురు మాట్లాడుతూ ఆయన ఆశయాలను సాధించడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. భూస్వామలకు వ్యతిరేకంగా ప్రజలకోసం ,వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. ప్రజా రాజ్య స్థాపనలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య, గీత పరివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకరయ్యగౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గంటా రమేష్, గంటా నగేష్, కురుపాటి పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో పూజలు సక్రమంగా నిర్వహించాలి - ఫణికుమార్ శర్మ

గరిడేపల్లి,మార్చి 26 ప్రభాతవార్త

దేవాలయాల్లో అర్చకులు విధిగా పూజలు సక్రమంగా నిర్వహించాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంభోట్ల ఫణికుమార్ శర్మ కోరారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలోని పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం జరిగిన హుజుర్‌నగర్ నియోజకవర్గ స్థాయి అర్చకసంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పర్యవేక్షణలో నడుస్తున్న దేవాలయాల్లో భక్తులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో కృషి చేస్తానని తెలిపారు. దేవాలయాల నిర్వహణ పట్ల అర్చకులు నిర్లక్ష్యంగా ఉండవద్దని విధిగా దైవ సన్నిధిలో జరగాల్సిన అన్ని కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ధూప దీప నైవేద్య అర్చకులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన వేత నాలను ప్రతినెల అందేవిధంగా చూస్తామని తెలిపారు. అర్చకుల సమస్యలు



ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో అర్చక సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రాయప్రోలు రామయ్య శర్మ, గౌరవ అధ్యక్షులు సరస్వతి భట్ల లక్ష్మి రమణమూర్తి, ఉపాధ్యక్షులు సుదర్శనం రాజన్, ఇరువంటి శ్రీనివాస్ శర్మ, నర్ల శాండిల్య శర్మ, మురళీ కృ ష్ణమాచార్యలు, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా అధికారి కుమార స్వామి

**నాగారం, మార్చి 26, ప్రభాతవార్త:-** రాష్ట్ర ప్రభుత్వం పశువుల్లో వచ్చే గాలు కుంటు వ్యాధి నివారణకు అందించే ఉచిత టీకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా 350 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా సంచాలకులు వెంకన్న తుంగతుర్తి సహాసంచాలకులు రవి ప్రసాద్ డాక్టర్ బత్తుల రవి, ఫణిగిరి ఎల్ఎస్ఎటి మురళి, అటెండర్ మధు సూదన్ మరియు గోపాలమిత్ర లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.





## టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలని రేవంత్ రెడ్డికి లేఖ

నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:-



టీచరల్ ఎటిజబులిటీ టెస్ట్ (టెట్) ఫీజులను తగ్గించాలని కోరుతూ తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారం బహిరంగ లేఖ రాసినట్టు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క పేపర్‌కు 200 రూపాయల నుండి 1000 రూపాయలకు మరియు డీఎస్సీ అప్లికేషన్ రుసుము పెంచుతూ రాష్ట్ర విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసిన టెట్ సమగ్ర నోటిఫికేషన్‌లో పేర్కొన్న నేపథ్యంలో టెట్ పరిక్ష ఫీజులను అదేవిధంగా డీఎస్సీ రుసుము కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని ఇప్పుడు ఉపాధ్యాయ అర్హత పరీక్షకు పోటీపడే అభ్యర్థులకు ఫీజులు పెంచడం ద్వారా రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులకు భారమవుతుంది కావున నిరుద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా టెట్ పరీక్ష పీజులను మరియు డీఎస్సీ అప్లికేషన్ రుసుము తగ్గించేలా చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## ఘనంగా సాంబశివుడి 13వ వర్ధంతి

మర్రిగూడ,26,మార్చి,ప్రభాతవార్త:



మండలంలోని శివన్నగూడెం గ్రామంలో బుధవారం ఉధ్యమ నాయకులు,తెరాస పోలిట్ బ్యూరో సభ్యులు సాంబశివుడి 13వ వర్ధంతిని ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సాంబశివుడి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ మాజి చైర్మన్ కోనపురి కవితా రాములు, ఉప సర్పంచ్ సంకబుడ్డి మమత,నరసింహ, వార్డు మెంబర్లు బోయిన యాదయ్య,బొడ్డు రవి, ఆకారపు శీను,సంకబుడ్డి రమేష్,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## జయంత్‌ను పరామర్శించిన ఎంపి బడుగుల

గరిడేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త

ఇటీవల పదవతరగతి పరీక్ష రాసి వస్తు రోడ్డు ప్రమాదానికి గురైన రామ్ జయంత్‌ను రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మంగళవారం పరామర్శించారు. మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన రామ్ జయంత్ ఇటీవల గరిడేపల్లి శివారులో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. గాయపడిన జయంత్‌ను ఎంపి బడుగుల లింగయ్య పొనుగోడు గ్రామానికి వచ్చి జయంత్ ఆరోగ్యంపై ఆయన ఆరా తీశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జయంత్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట పొనుగోడు ఎంపిటిసి-1 రామ్ మల్లమ్మ, కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి రణపంగు సైదులు, గరిడేపల్లి బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, మధు, శివ తదితరులు ఉన్నారు.



# రజాకార్ల రాక్షస కృత్యాలపై నిప్పులు కక్కిన పోరాట యోధుడు ధర్మబిక్షం

-బానిసత్వం పోగొట్టి చైతన్య జ్వాలలను నింపిన కమ్యూనిస్టుడు

– మండల కేంద్రంలో ధర్మబిక్షం వర్ధంతి వేడుకలు

**మునుగోడు, మార్చి 26, ప్రభాతవార్త:-** నిజాం నవాబు ప్రజా వ్యతిరేక పాలనపై రజాకార్ల రాక్షస కృత్యాలపై నిప్పులు కక్కిన యోధుడు…నిజాం నవాబు పాలనపై పోరాటానికి యువతను మానసికంగా శారీరకంగా సంసిద్ధులను చేసిన గొప్ప సంఘసంస్కర్త కామ్రేడ్ ధర్మబిక్షం…ఆయన మరణించి నేటికి 12 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం గౌడ సంఘాలు నాయకులు ప్రజాప్రతినిధులు 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మబిక్షం ఒక వ్యక్తి కాదని ఒక శక్తి స్వరూపమని బానిసత్వం పోగొట్టి చైతన్య జ్వాలలను నింపిన కమ్యూనిస్టుడు అన్నారు. ఒకవైపు ఉపాధ్యాయుల మెప్పు పొందుతూ మరోకవైపు విద్యార్థులకు ఆదర్శ నాయకుడిగా, సమాజంలో ప్రజా సమస్యలపై పోరాటాల్లో ముందున్న వ్యక్తి అన్నారు. ఎక్కడ ప్రజా సమస్యలు ఉంటే అక్కడికి ఆయన వెళ్ళేవాడని తెలిపారు. భూస్వాముల, జమీందారుల, దొరల పేరు వింటేనే భయపడే రోజుల్లో దొరతనం, భూస్వాముల ఆగడాలు దొపిడీ గురించి అధ్యాయనం చేశాడని అన్నారు. ఈ విషయాలన్నింటినీ ప్రజలకు, విద్యార్థులకు, కార్మికులకు, రైతులకు వివరంగా మీటింగ్లు పెట్టి వివరించేవారని అన్నారు. రైతులకు వ్యవసాయ కార్మికులకు



రాత్రిపూట మోట బావుల కాడ కాగడాల వెలుగులో వారిలో ఉన్న భయాన్ని పోగొట్టి బానిసత్వ జీవితాన్ని వదలగొట్టి చైతన్యం చేస్తూ మనిషి జీవితం గొప్పతనాన్ని స్వాతంత్ర్య ప్రాధాన్యతను వివరించి వారిలో దేశ భక్తిని రగిలించావాడని అన్నారు. దర్మబిక్షం ఎమ్మెల్యేగా మూడుసార్లు, ఎంపీగా రెండుసార్లు విజయం సాధించి ప్రజల మనిషిగా పేరుపొందాడని తెలిపారు. సమాజ మార్పుకు ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలు చూపిన ధైర్యం ఆదర్శ జీవితం సదాస్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉకొండి ఎంపిటిసి పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్, మాజీ సర్పంచులు నకెరకంటి యాదయ్య గౌడ్, పంతంగి స్వామి గౌడ్, నాయకులు మాధగోని నరేందర్ గౌడ్, ఐతగోని విజయ్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, కాటం వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సునీల్

మునుగోడు, మార్చి 26, ప్రభాతవార్త:-



తెలంగాణ దళిత సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడిగా జేడిమడ్ల సునీల్ సులేమాన్ ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాలు రాష్ట్ర అధ్యక్షుడు గుర్రాల పరమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉబ్బపల్లి కాశయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరటి మల్లేష్, జిల్లా అధ్యక్షుడు పోలె రవి, ఎమ్ఆర్పిఎస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు అశోక్, సాగర్ నియోజకవర్గ ఇన్చార్జి, లింగాల ప్రభాకర్, ప్రవీన్, జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిలాపలకాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి

-బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సైదులుగౌడ్

మునుగోడు, మార్చి 26, ప్రభాతవార్త:-



మండల పరిధిలోని ఊకోండి గ్రామంలో అభివృద్ధిలో భాగంగా ఊకోండి నుండి తాళ్ళవెల్లంల గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణం కోసం సీఆర్ఆర్ గ్రాంట్ ద్వారా 1 కోటి 26 లక్షల రూపాయలతో మంజూరు అయ్యి శంఖు స్థాపన చేసిన శిలాపలకాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పోలగోని సైదులు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా దారు. అభివృద్ధి నిరోధకులు, దుండగులు గత సంవత్సరం రాత్రి సమయంలో పాక్షకంగా శిలాఫలకం ధ్వంసం చేశారని పిర్యాదు చేశామని అయినా వారికి ఎటువంటి భయం లేకుండా విచ్చలవిడిగా ఎలక్షన్ కోడ్ అని భయం లేకుండా సోమవారం రాత్రి సమయంలో పూర్తి శిలాఫలకం ధ్వంసం చేసి తాగిన బీరు సీసాలు ధ్వంసం చేసి శిలాఫలకం పైన పగలగొట్టి గ్రామ ప్రజల ను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైన అధికారులు స్పందించి దుండగులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో లోకనబోయిన వెంకన్న, జాల రవిందర్, గుర్రాల సురేష్, బిఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి నర్సింహా, వెంకటేష్, ఇంద్రసేనా, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

…బరిగెల వెంకటేష్



**చండూరు,26,మార్చి,ప్రభాతవార్త:** టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెనుభారం పడుతుందని, ఇది సరికాదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షల ఫీజుల తగ్గించి నిర్వహిస్తామని చెప్పి హామీలకు విరుద్ధంగా అధిక ఫీజు పెట్టారని లక్షలాదిమంది టెట్ పరీక్షలకు సిద్ధం అవుతున్నారని,ఈ తరుణంలో పరీక్ష ఫీజు పెంచడం నిరుద్యోగులపై భారం పెంచడమేనన్నారు.పాత ఫీజునే కొనసాగించాలని, పరీక్ష సెంటర్లను అందుబాటులో ఉండేవిధంగా సెంటర్ల సంఖ్య పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.గతంలో జరిగిన అవకతవకల వల్ల నిరుద్యోగులు ఇబ్బందులకు గురయ్యారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని, పెంచిన టెట్ పరీక్ష ఫీజ్ తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ట్యాంక్బండ్పై ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటు చేయాలి

మర్రిగూడ,26,మార్చి,ప్రభాతవార్త:

సిపిఐ కార్యాలయంలో మంగళవారం అమరజీవి కామ్రేడ్ ధర్మభిక్షం 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగాపలువురు నాయకులు మాట్లాడుతూ ధర్మభిక్షం 1922 ఫిబ్రవరి 15న జన్మించి తన విద్యార్థి దశనుండే కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై సాయుధ రైతాంగ తెలంగాణ పోరాటంలో వీరోచితంగా పోరాడారని కొనియాడారు.ఎంపిగా, ఎమ్మెల్యేగా పదవులు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం,గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు బూడిద సురేష్, ప్రజా నాట్యమండలి జిల్లా



కార్యదర్శి చెల్లం పాండురంగారావు, గీత పనివారల జిల్లా సహాయ కార్యదర్శి ఎరకల నిరంజన్గౌడ్, సంఘం మండల కార్యవర్గ సభ్యులు ఆకుల రాఘుమయ్య, ఐతగోని వెంకటయ్య, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్,సుబాష్, వెంకటేష్,గౌడ సంఘం నాయకులు కుక్కడపు ముత్యాలు గౌడ్,వల్లపు కేశవ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రామలింగేశ్వరస్వామి విమాన రథోత్సవం

చండూరు రూరల్,26,మార్చి,ప్రభాతవార్త:




చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ రామలింగేశ్వర స్వామివారి జాత బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ రామలింగేశ్వరస్వామి విమాన రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గ్రామంలోని ఆలయ పరిసరాలలో రామలింగేశ్వర స్వామి విహరించారు.ఈ రథోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని రథాన్ని లాగేందుకు పోటీ పడ్డారు.శివ నామస్మరణతో భక్తులు రథాన్ని ముందుకు తీసుకెళ్లారు.ఈ ఉత్సవంలో గ్రామ ప్రజలే కాకుండా పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలు విచ్చేసి రథోత్సవాన్ని తిలకించారు.భజనలు, భజంత్రీలు, కళాకారుల నృత్యాలతో ఈ రథోత్సవం కోలాహలంగా నిర్వహించారు. రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథాన్ని ఆలయ పరిసర ప్రాంతాలలో ఊరేగించారు. మంళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య రథం సాగింది. అంతకుముందు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు తమ ముడుపులు చెల్లింపుకుని మొక్కులు తీర్చుకున్నారు. వివిధ గ్రామాలనుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఈ కార్య క్రమంలో దేవాలయ పూజారులు కారువంగ నరసింహశర్మ, తిరుపతయ్య శర్మ, శంకరశర్మ, గిరి ప్రసాద్శర్మ, హరిప్రసాద్శర్మ, పాలకమండలి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

…..సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్రెడ్డి

నాంపల్లి,26,మార్చి,ప్రభాతవార్త:

మహిళలు సొంతకాళ్లపై నిలబడాలనే తపనతో మదర్ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీవారు నిర్వ హిస్తున్న కట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం అభి నందనీయం అని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్రెడ్డి అన్నారు.నాంపల్లి మండల కేంద్రంలో సొసైటీలో శిక్షణ పొందిన వెయ్యి మంది మహిళలకు మంగళవారం సర్టిఫికెట్ల పంపిణి కార్యక్రమం మండలంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్లో కార్యక్రమ నిర్వాహకులు, మదర్ ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్ బొజ్జ సంధ్యరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి లక్ష్మి రాజగోపాల్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మదర్ సొసైటీవారు మరెన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి ఎలుగోటి వెంకటేశ్వర్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రఘుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజు, సంజీవరెడ్డి,గజ్జల శివారెడ్డి, టౌన్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పానుగంటి వెంక టయ్య గౌడ్, మండలమహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు ఎస్కె అస్రాబి చాంద్పాషా,మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమయిన గోగులమ్మ వార్షిక బ్రహ్మోత్సవాలు

*నార్కట్‌పల్లి, మార్చి 26 ప్రభాతవార్త*

మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో హాసిని ఎస్టేట్స్ వారి వాసవి శాండల్ కౌంటీలో వెలసియున్న క్ష గోగులమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు మంగళవారం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ జరిగి సంవత్సర కాలం పూర్తయి నందున అమ్మవారి అనుగ్రహం అందరికీ కలగాలని వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను జరుపుతున్నామని ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆమె కపకు పాత్రులు కావాలని ఎస్టేట్స్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కంచారపు నవీన-రవి దంపతులు తెలిపారు.ఈ నెల 26, 27 తేదీలలో బ్రహ్మోత్సవ పూజాకార్యక్రమాలు, 31వ తేదీన బోనాల పండుగను నిర్వహిచనున్నందున అమ్మవారి భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఆర్థిక హార్థిక సహకారం అందించి అమ్మవారి పరిపూర్ణ ఆశీస్సులు పొందాలని వేద పండితులు బ్రహ్మశ్రీ సందీప్ శర్మ తెలిపారు.బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ఉదయం వేద స్వస్తీ, గణపతి పూజ, పుణ్యహవాచనం, పంచగవ్యప్రాశన, అఖండ దీపారాధన, మండపార్చన, సాయంకాలం అగ్ని





ప్రతిష్ట, ప్రధాన హోమములు ధ్వజారోహణ, మంత్రపుష్పము తీర్ధప్రసాద వితరణ అనంతరం గ్రామ ప్రదక్షిణ నిర్వహించారు.నేటి పూజా కార్యక్రమాలలో భాగంగా గవ్యాంత పూజలు, పంచామృత సహిత విశేష అభిషేకములు, అష్టోత్తర శతకలశ స్థాపన (108), సహస్ర కదలీ ఫలార్చన (1000), విశేషాలంకరణ, నవదుర్గ హోమ ము, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకము, వేదాశీర్వచనము, తీర్ధప్రసాద వితరణ, మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా కనకదుర్గ దేవాలయం వార్షికోత్సవం

### ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం




**చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త:** స్థానిక కనకదుర్గ దేవాలయం 21వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వార్షికోత్సవ వేడుకలను ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటి చైర్మన్ మారగోని ఆంజ నేయులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. దేవాలయ పూజారి అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ్‌శర్మ అచార్యుత్వంలో జరిగిన ఈ కార్య క్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మున్సి పల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, ధర్మకర్తలు గంజి వెంకటేశం, బుద్ద విమల కృష్ణమూర్తి, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు, వనమా నిఖిల్‌కుమార్, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, గోవింద మిశ్రా మోహన్ శర్మ, కౌన్సిలర్లు బెల్లీ సత్తయ్య, కోనేటి కృష్ణ, సిలువేరు మౌనిక శేఖర్, జమాండ్ల జయమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, రెమడాల లింగ స్వామి, తెరటపల్లి హనుమంతు, వనం వెంకటేశ్వర్లు, కాటం వెంకటేశ్వర్లు, వేలపల్లి వెంకటేశ్వర్లు, బాదం భిక్షపతి, కోతి కృష్ణారెడ్డి, ఆగు అశోక్, మాస శ్రీనివాస్, జయ్యారపు రామకృష్ణ, జగన్, వెంకన్న, పల్లె వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సులో గుండెపోటుతో ఒకరి మృతి

*చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త:*

అనారోగ్యానికి గురయిన ఒకరు వైద్య చికిత్సకు గాను హైద్రాబాద్‌కు ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తూ మార్గమధ్యలో చిట్యాలలో గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బాదవత్ రాందాస్ (60) ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. దీంతో వైద్య చికిత్సకుగాను హైద్రాబాద్‌కు ఖమ్మం ఆర్టీసి డిపోకు చెందిన బస్సులో తన భార్యతో కలిసి బయలుదేరారు. అనంతరం మార్గం మధ్యలో చిట్యాల పట్టణ శివారులోకి రాగానే రాందాసు గుండెనొప్పి వస్తుందని చెప్పాడు దీంతో పలువురు అతనికి సిపిఆర్ చేసే ప్రయత్నం చేస్తుండగానే బస్సును స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట డ్రైవర్ నిలిపివేసి వైద్య సహాయం కోసం 108 కాల్ చేసి ప్రయత్నిస్తుండగానే కూర్చున్న సీట్‌లోనే రాందాసు గుండెపోటుతో మృతి చెందాడు. ఇంతలోనే





108 వైద్య సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని రాందాసును పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు దృవీకరించారు. అనంతరం మృతదేహాన్ని ఖమ్మంలోని స్వస్థలానికి మరో వాహనంలో పోలీసులు పంపించి వేశారు. బస్సులో వృద్దుడు మృతి చెందటంతో బస్సు సుమారుగా గంటకు పైగా చిట్యాలలోని పోలీస్ స్టేషన్ ఎదుటనే నిలిపివేశారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*నకిరేకల్, మార్చి 26, ప్రభాతవార్త:-*



నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో భగత్ సింగ్ యువజన మండలి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువజన మండలి నాయకులు బిజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు, నకిరేకల్ మండల కాంగ్రెస్ అద్యక్షులు ఏసు పాదం, పొన్నాల రాఘవరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

*చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త:*



చిట్యాల పట్టణ శివారులో రోడ్డు ప్రమాదానికి గురై గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారిపై రైల్వే ట్రాక్ సమీపంలో గుర్తు తెలియని వాహనం డ్రైవర్ తన వాహనాన్ని అజాగ్రత్తగ నడిపి, సుమారు 65 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మగ బిచ్చగాడిని ఢీకొట్టి వెళ్ళిపోయాడు. ఇట్టి ప్రమాదంలో సదరు బిచ్చగానికి రక్తపు గాయాలు కాగా అట్టి వ్యక్తిని చికిత్స కోసం 108 అంబులెన్స్ ద్వారా నల్లగొండ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి ప్రభుత్వాస్పత్రిలో మృతి చెందాడు.




# స్వామి వారి హుండీ ఆదాయం 21.9 లక్షలు

*నార్కట్‌పల్లి, మార్చి 26 ప్రభాతవార్త*



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీల ఆదాయం 21.9 లక్షల రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్.నవీన్ కుమార్ తెలిపారు.మంగళవారం స్వామి వారి మహామండపంలో 26 రోజుల హుండీల ఆదాయాన్ని లెక్కించారు. గట్టు క్రింద అమ్మవారి హుండీల ఆదాయం రూ.3,08,390/-, గట్టుపైన స్వామి వారి హుండీల ఆదాయం రూ.18,83,685/- మొత్తం రూ.21,92,075/- మరియు అన్నదాన హుండీ ఆదాయం రూ.36,580/- వచ్చినట్లు తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ నల్లగొడం డివిజన్ పరిశలకురాలు ఎమ్.వెంకటలక్ష్మి, నందిగామ శ్రీదుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, ఐడిబిఐ బ్రాంచి సిబ్బంది, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్‌తో రైతులకు లాభాలు

*నార్కట్‌పల్లి, మార్చి 26 ప్రభాతవార్త*

సోలార్ పవర్‌తో వెలిగే లైట్లకు ఆకర్షితమై చీడ పురుగులు నాశనమయి మంచి పురుగులు పెరిగి రైతులకు ఎంతో మేలు చేస్తుంది.మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన తిరుగుడు యాదయ్య అనే రైతు తనకు చెందిన టమాట తోటలో చిన్న సోలార్ పవర్ లైట్ రూ.1800/- లతో కొని నాలుగు వపులా ఏర్పాటు చేసి సాయంత్రం 6 నుండి రాత్రి 9 వరకు వెలిగేటట్లు ఏర్పాటు చేశారు.సోలార్ వాటర్‌లో క్లోరో ఫైపాస్ మందు కలిపి ఉంచితే ఆ నీళ్ళకు చెడు పురుగులు అన్ని ఆకర్షితులై వాటిలో పడి చనిపోతాయి.రాత్రి 9 తరువాత నుండి చేను కావలసిన మంచి పురుగులు వస్తాయి కాబట్టి చేనుకు ఎంతో లాభం చేకూరుతుంది.ఎకరానికి నాలుగు లైట్లు ఏర్పాటు చేయడంతో మంచి దిగుబడి కూడా వస్తుందని రైతు పేర్కొన్నారు.వరి, పత్తి, పండ్ల తోటలలో కూడా ఈ విధంగా ఏర్పాటు చేసుకుంటే అధిక లాబాలు చేకూరుతాయి కాబట్టి ప్రభుత్వం రైతులకు లాభం చేకూరే ఈ పరికరాల కొనుగోలుకు సోలార్ పవర్ సబ్సిడీ అందించి రైతులకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని కోరుతున్నారు.

# నగరంలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు

**నకిరేకల్, మార్చి 26, ప్రభాతవార్త:-**కేంద్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు మేరకు పార్లమెంట్ ఎన్నికల దృశ్య జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆద్వర్యంలో నకిరేకల్ పట్టణంలో ఎన్నికల నియమాలుపై కేంద్ర బలగాలతో మంగళవారం నాడు కాలర్ మార్చి నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి సోషల్ మీడియాలో వాట్సాప్‌లో ఎటువంటి అవాంచనీయ అరాచక శక్తులకు చోటు లేదని అలాంటి వాటికి పాటుపడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం నకిరేకల్ ప్రాంతంలో ఇప్పటివరకు 22 లైసెన్సుడు తుపాకులను రిటర్న్ తీసుకున్నాం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో పాటు లోకల్ పోలీసులను కేటాయించాం ఎవరికి ఎలాంటి సమాచారం అందిన పోలీస్‌కు పోల్ ద్వారా లేదా సివిజన్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయోచ్చు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి ఎస్ బి.డి.ఎస్.పి రమేష్ సిఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## పూర్తి అయిన మొదటి ర్యాండమైజేషన్ : కలెక్టర్ వెంకటరావు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పీవో, ఏపీవోల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి అయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పీఏపీవోల మొదటి ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పీవో, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణ, విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 5,664 మంది సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ర్యాండమైజేషన్‌ను మరో రెండు దఫాలుగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసే శిక్షణ కార్యక్రమంలో పీవో, ఏపీవోలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత, సీఈవో అప్పారావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఏవో సుదర్శన్‌రెడ్డి, నరేందర్, గఫార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

### అయినా ఆగని దందా.. పోలీసుల నామమాత్రపు తనిఖీలు





**ఆత్మకూర్(ఎస్), 26, మార్చి, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో గత 15 రోజులుగా ఇసుక దందా కొనసాగుతోంది. కొద్ది రోజులుగా పగలు ట్రాక్టర్‌ల ద్వారా తరలించగా, స్థానికుల ఒత్తిడి మేరకు పోలీసులు నామ మాత్రపు చర్యలు ,కేసులు చేసి వదిలేశారు. తరువాత ఏపూరు బ్రిడ్జివద్ద ట్రాక్టర్లు పోకుండా పోలీసులు గాతులు తవ్వించారు.ఇక పగలు మానేసి రాత్రి వేళల్లో ఏపూరు ఏటి నుండి ఇసుక తరలింపు లింగంపల్లి మీదుగా తరలిస్తున్నారు. స్థానికులు పోలీసులకు పలుమార్లు సమాచారం ఇచ్చినా ఫలితం లేకపోవడంతో ఇక గ్రామస్తులే రంగంలోకి దిగి సోమవారం రాత్రి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్నారు.ఈ సందర్భంలో ఇసుక తరలింపువారు గ్రామస్తులపై దాడి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఏపూరు గ్రామస్తుల నుండి కూలీల కారణంగా బయటకు సమాచారం పోతుందని లింగంపల్లి నుండి కూలీలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. మంగళవారం సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ రావు ఆత్మకూరు రెవెన్యూ కార్యాలయంకు వచ్చి తహసీల్దార్‌కు ఇసుక తరలింపుపై చర్యలు తీసుకోవాలని సీరియస్‌గా చెప్పినప్పటికీ ఇసుక తరలింపు ఆగడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఇసుక తరలింపులో అధికార పార్టీకి చెందిన ట్రాక్టర్లు ఉండటంతో గ్రామంలో ఘర్షణ వాతా వరణం నెలకొనే ప్రమాదం ఉందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ ఇసుక దందాను అరికట్టలేకపోవడంతో అధికారులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# తాగు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం

### - జిల్లా కలెక్టర్ హరిచందన




**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాలతో పాటు, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. నల్లగొండ జిల్లాలో తాగునీటిని సరఫరా చేసే పథకాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేదని అన్నారు. అవసరమైన చోట చేతి పంపుల మరమ్మతుతో పాటు, అత్యవసరమైన చోట టాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని తాగునీటిపైఎప్పటికప్పుడు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలతో సమీక్షిస్తునానమని తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులు, మిషన్ భగీరధ అదికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, తాగునీటీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముందుగా ధాన్యం కొనుగోలుపై సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై వివరిస్తూ 2023-2024 యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను, జిల్లా వ్యాప్తంగా 370 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 5 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల దాన్యం మార్కెట్‌కు రావచ్చని అంచనా వేసినట్లు తెలిపారు. అన్ని కేంద్రాలకు సంబంధించి కొనుగోలు చేసే ప్రాంతాలతో పాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను సైతం గుర్తించడం జరిగిందని, 175 ఐకెపి ఆద్వర్యంలో, 180 పిఏసిఎస్ ద్వారా, 15 రైతు ఉత్పత్తి దారుల కేంద్రాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ నెల 27న ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ గుర్తించిన చోట 2023-2024 యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని మరియు 2023 వానాకాలం సీఎంఆర్‌ను వేగవంతం చేయాలని, మిల్లర్లు వెంటనే సీఎంఆర్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాను సమీక్షిస్తూ ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబందించి పక్కగా నిర్వహణ ప్రణాళికను రూపొందించుకోవాలని, రానున్న 10 రోజులపాటు ప్రతిరోజు మండల స్థాయి అధికారులతో సెట్ కాన్ఫరెన్స్ లేదా టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తాగునీటికి సమీక్షించాలని అన్ని మేజర్, మైనర్ తాగునీటి రిజర్వాయర్ల వారీగా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని, గ్రామాలు, పట్టణాలలో తాగునీటి పరిస్థితిని క్షేత్రస్థాయికి వెళ్ళి పరిశీలించడమే కాకుండా తాగునీటికి ఏలాంటి సమస్యలు ఆత్పన్నం కాకుండా చర్యలు తీసుకుని సక్రమంగా తాగునీటికి సరఫరా చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ వీడయో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సీఈఓ రేణుకరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.



# తెలంగాణ సంస్కృతి ప్రతీకలు జాతరలు



### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


**వేములపల్లి ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి ప్రతీకలు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు కులమతాలకు భిన్నంగా ఐక్యతతో నిర్వహించుకునే జాతరలు అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని అమనగల్లు గ్రామంలో శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన జాతర సందర్భంగా నిర్వహించిన గ్రామీణ క్రీడాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి ఆధ్వర్యంలో జబ్బర్దాస్త్ కళాకారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. జాతర ముగింపు సందర్భంగా అమనగల్లు, పరిసర ప్రాంత ప్రజలు భద్రకాళి అమ్మవారికి పెద్ద ఎత్తున తరలి వచ్చి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. భద్రకాళి అమ్మవారికి బోనాలు సమర్పించిన ప్రతి మహిళకు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి దంపతులు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్పురదర్ రెడ్డి, మాజీ చైర్మన్ ఎల్గపల్లి వెంకటేష్, తాజా మాజీ సర్పంచ్ వలంపట్ల ఝాన్సీ ప్రవీణ్, ఉపసర్పంచ్ కోలా సైదులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని సల్కునూరు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ అంకెపాక రాజు, ఎంపీటీసీ గడ్డం రాములమ్మ వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ తమ్మడబోయిన రామన్నతోపాటు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.











# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా కృషి చేయాలి

**ఏప్రిల్ 1 నుండి 18 వరకు అందుబాటులోకి కొనుగోలు కేంద్రాలు**

**అన్ని కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**



**ప్రభాతవార్త సూర్యాపేట:** యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో యాసంగి పంటకు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సిఎంఆర్‌పై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి ఉమారి నిర్వహించిన వీడియో కన్ఫరెన్సులో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా నిర్ధిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు అధిక ప్రాధాన్య ఇవ్వాలని, అలాగే అన్ని కేంరదాలు ఏప్రిల్ 1 నుండి ప్రారంభం కావాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా అన్ని చెక్ పోస్టుల్లో గట్టి నిఘా ఉంచాలని సూచించారు. తదుపరి జిల్లాలో వారీగా సిఎంఆర్ రైస్ పెండింగ్, వేసవి దృష్ట్యా త్రాగునీటి ఎద్దడి నివారణకు తీసుకోవాలసిన చర్యలపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ మోహన్‌బాబు, సిపిఓ అప్పారావు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, సివిల్ సప్లయిస్ డీఎం రాములు, జిల్లా మార్కెటింగ్ అధికారి శర్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట
వార్త



## కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి నాయకులను కలిసిన ఎంపి అభ్యర్ధి శానంపూడి సైదిరెడ్డి

**నాయకులను సన్మానించిన ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి**





**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 26 ప్రభాతవార్త :** నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మంగళవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు ఎ.లక్ష్మణ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర భంగా నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బిజెపి బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై నాయకులతో చర్చించడం జరిగింది.

# అంతర్రాష్ట్రష సరిహద్దు వెంబడి చెక్ పోస్ట్ వద్ద నిఘా కట్టుదిట్టం చేయాలి




జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**ప్రభాతవార్త సూర్యాపేట:** శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి చెక్ పోస్ట్ వద్ద నిఘా కట్టుదిట్టం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. మంగళవారం జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు టోల్ ప్లాజా సమీపంలోని రామ్ కో లర్నింగ్ సెంటర్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ జిల్లా, సూర్యాపేట జిల్లా అంతర్రాష్ట్ర సరిహదుద్ల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ.. నగదు, మద్యం, మత్తు పదార్థాలు విలువైన వస్తువులు వంటి వాటి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దు నిఘాను కట్టు దిట్టం చేయడం జరిగిందని, రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో సహకారంతో గత ఎన్నికల్లో కూడా మంచి ఫలితాలు సాధించామని అలాగే ఈ ఎన్నికలలో కూడా రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాకు మంచి సహాయ సహకారాలు అందిస్తున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డేలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్పీలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు, ఎన్టీఆర్ జిల్లా సిపి కాంతి రానా టాటా, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్, ఎంసీసీ నోడల్ ఆఫీసర్ సతీష్ కుమార్, నందిగామ ఆర్వో ఏ.రవీందర్‌రావు, జగ్గయ్యపేట ఆర్వో జివెంకటేశ్వర్లు, కోదాడ ఆర్డిఓ సూర్యానారాయణ, పోలీస్ నోడల్ అధికారి ఎన్టీఆర్ జిల్లా ఎం.కృష్ణమూర్తి నాయుడు, సూర్యాపేట జిల్లా ఎం.నాగేశ్వరరావు, ఎల్డీఎం సూర్యాపేట జిల్లా బాపూజీ, ఎల్‌డిఎం ఎన్టీఆర్ జిల్లా కే.ప్రియాంక, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కొనసాగుతున్న తిరునాళ్లు



**చింతలపాలెం మార్చి 26 ప్రభాతవార్త :** మండలపరిధిలోని రెబల్లె గ్రామంలో తిరునాళ్లు కన్నుల పండువగా కొనసాగుతునా న్నయి. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న ఎడ్ల పందేలను చూడటానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో సైతం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు. స్వామివార్లకు ప్రతిరోజు ప్రత్యే పూజలు అంగరంగ వైభవంగా పూజారులు, అర చ్చకులు శాస్రోక్తంగా జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇనుపకుతికల నరసింహమూర్తిశర్మ తది తరులు పాల్గొన్నారు.

**దొండపాడు గ్రామంలో ...**

శ్రీతిరుపతమ్మ అమ్మవారి 21వ వార్షికోత్స వ కళ్యాణ మహోత్స వ వేడుకలు కన్నుల పండువగా కొనసాగుతునా న్నయి. ఈ సందర్భంగా తిరుపతమ్మ అమ్మవారికి మంగళవారం జాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జూనియర్స్ విభాగంలో నిర్వహిస్తున్న బండలాగుడు ప్రదర్శనలను వీక్షించడానికి పరిసర ప్రాంతాల రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలకు నిర్వహించిన కుర్చీ ఆటలపోటీలు ఆసకి త్తకరంగా మారడంతో ప్రజలు ఆనందించారు. సాయంత్రం తెలుగు నాట్య కళామండలి వారిచే సత్య హరిశ చ్చంద్ర నాటకం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తిరునాళ్లను కన్నులపండువగా వీక్షించుటకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు ముమ్మరం



**చింతలపాలెం మార్చి 26 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సరిహద్దుల్లో పటిష్టమైన చెక్ పోస్టల వద్ద పకడ్బందీగా ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలపరిధిలోని దొండపాడు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగావారు మా ట్లాడుతూ నిబంధనలకు విరుద్దంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు ఇతరత్రా సొత్తును సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిస్తామని తెలిపారు. ఎని న్నకల నిబంధనల మేరకు రూ.50 వేలకు మించి నగదు తీసుకు వెళ్లరాదని, పెద్దమొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు

## రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి



**నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీపై స్పష ్టమైన ప్రకటన చేయాలని క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, మాజీ సర ్పంచ్ సుంకర క్రాంతి కు మార్ మంగళవారం కోరారు. బ్యాంకర్లు రైతులపై చేస్తున్న ఒత్తిడిని నిలువరించాలని, ప్రస్తుత కా ంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రూ.2 లక్షల రుణమాఫీ ఏక కాలంలో చేస్తామని ఇచ్చ్చిన హామీ మేరకు రైతులు గతంలో బ్యాంకుల్లో తీసుకున్న పంటరుణాలు మాఫీ అవుతాయని ఎదురు చూసినా నేటివరకు ప్రభుత్వం నుండి స ్పష్టమైన ప్రకటన రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం ఆరు గా ్యరంటీల హామీలలో కొన్ని నెరవేర్చినప్పటికీ రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ ఇప్పటి వరకు నెరవేర్చకపోవడంతో బ్యాంక్ సిబ్బంది రైతులపై ఒత్తిడి తెస్తున్న నేపద్యంలో కట్టాలా వద్దా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారని, బ్యాంకుల్లో రుణాలపై వడ్డీపై వడ్డీ అధిక భారమవుతుండటం, బ్యాంకుల నుండి నోటీసులు రావడ ం, కనీసం వడ్డీ కడదామనా న్న రెన్యువల్ చేసుకుందామన న్న తిరిగి రుణమాఫీ మాకు వర్తిస్తుందో లేదో అన్న ఆందోళనలో రైతులు ఉన్నారన్నారు. ఎన్నికల పేరుతో కాలయాపన చేస్తు ంటే బ్యాంకర్లు మాత్రం ఇంటి చుట్టూ తిరుగుతున్నారని, నోటీసులు పంపిస్తుండటంతో ఆందోళన చెందాల్సి వసు ్తందన్నారు. రుణమాఫీ చేసేంత వరకు బ్యాంకర్లు రైతులపై ఒత్తిడి లేకుండా చూడాలన్నారు.

## ఏరియా అసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త

ప్రభుత్వ ఏరియా అసుపత్రిని మంగళవారం తనిఖీ చేసి విధులు సక్రమంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్(స్థానికసంస్థలు) టి.పూర్ణచంద్ర కోరారు. అసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో డాక్టర్ల, నర్సుల, సిబ్బంది హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. మందుల స్టోర్‌రూమ్‌లో మందుల స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఔట్‌పేషెంట్, వార్డు పరిశీలించారు. హాజరు రిజిస్టర్‌లో సంతకాలు చేసిన డాక్టర్లను పేరు పేరున పిలిచారు. డ్యూటీలో డాక్టర్లు ఉండం లేదని ఖచ్చితంగా డ్యూటిలో ఉండాలని, లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. రేయింబవళ్లు డ్యూటిలో వైద్యులు డ్యూటీలో ఉండాలని కోరారు. సమయపాలన పాటించాలని, ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. డ్యూటీ సక్రమంగా నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ ముందు వైద్యులు పేర్కొన్నారు. వేసవికాలంలో కుక్కలు స్వైరవిహారం చేస్తాయని, కుక్క కాటుకు గురైన వారికి మందులు



అందుబాటులో ఉంచాలని కోరారు. అయన వెంట అసుపత్రి సూపరింటెండెంట్ సమరథ్‌శ్రీనివాస్, అర్ఎంఒ రాంబాబు, పరిపాలన అధికారి మొయిఖాన్, డిప్యూటి డిహెచ్ఎం కేసా రవి,డాక్టర్లులున్నారు.




## ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు

### –మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్

మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త



పుట్‌పాత్ వ్యాపారులు,తోపుడుబండ్ల నిర్వాహకులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తమ వ్యాపారులు చేసుకోవాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని సాగర్ రోడ్డును అక్రమించిన పుట్‌ఫాత్, తోపుడు బండ్లను మన ఊరు విశాలం పేరుతో క్రమబద్దీకరించారు. వ్యాపారులు తమ తమ హద్దుల్లో ఉంటూ రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ప్రజలకు, పోలీసులకు సహకరించాలన్నారు. అయన వెంట సిబ్బంది మనోహన్‌రెడ్డి, క్రాంతిలున్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పంటలు ఎండిపోయాయి

### ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం అందించాలి

### - రాజ్యసభ సభ్యుడు బడుగుల

నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో వరిపంట ఎండిపోయిందని, ఎండిపోయిన వరిపంటకు ప్రతి ఎకరానికి రూ.25వేల చొప్పున నష్ట పరిహారాని ్న అందించాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం నేరేడుచర్ల మండలం బట్టువానికుంటలో ఎండిపోయిన దొండపాటి లచ్చిరెడ్డి వరి పంట పొలాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ర్టంలో నీరందక రూ.20లక్షల ఎకరాలకు పంట నష్టం వా టిల్లిందని 180మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. సాగర్ కాలువనీరు రానప్పటికీ ఆయకట్టు కింద రైతులు బావులు, బోర్లను ఆధారంగా చేసుకొని వరి పంట సాగు చేశారని వీటి ద్వారా నీరందక నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వం కనీసం సాగర్‌నుండి ఒక తడి నీరు ఇచ్చి అయినా ఆదుకోలేదని, ప్రభుత్వానికి బిఆర్ఎస్ పార్టీ తరపున విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున ఆ ప్రభుత్వంతో మాట్లాడి 10 టీఎంసిల నీరు విడుదల చేయించుకొని త్రాగు, సాగునీరు విడుదల చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినా పెడచెవిన పెట్టిందని, సాగర్‌లో 513 అడుగులమేర నీరు ఉన్నందున రైతుల పంటపొలాలుఎండిపోకుండా రక్షించే అవకాశం ఉందని, రైతు వ్యతిరేక ప్రభుత్వం కాబట్ి ్ట రైతులను ఆదుకోలేకపోయిందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా త్రాగునీటి ఇబ్బందులు తొలగించడానికి చెరువులను నింపాలని, మిషన్ భగీరథ ద్వారా



త్రాగునీరు అందించాలని కోరారు. ఎడమ కాలువ చివరి ప్రాంతమైన తిరుమలాయపాలెంకు నీరు అందించారని, ప్రారంభంలో ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు అందించలేకపోయారని ఆరోపించారు. రైతులకు రూ. 2ల క్షలు రుణమాఫీ చేయాలని, రూ.500ల బోనస్ విడుదల చేయాలని, రైతు పండించిన పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రా ష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ పంటనష్టం అంచనా వేస్తుందని, త్వరలో ప్రజల, రైతుల తరుపున పంట నష్టపరిహారం అందించేందుకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్లు నాగం డ్ల శ్రీధర్, కడియం వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి, బొడ్డుపల్లి సుందరయ్య, చిట్యాల శ్రీను, జెట్టి వెంకన్న, వినాయకరావు, లకుమల్ల రవీందర్, పసుపులేటి నర్సి ంహారావు, నాగార్జున, హుస్సేన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ విస్తృత దాడులు

### - 2 కేసులు నమోదు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ఎక్సై ్జ్‌స్టేషన్ పరిధిలో చింతలపాలెం, మఠంపల్లి మండలాల్లో నిర్వహించిన దాడులలో రెండు కేసులు నమోదు చేసినట్లు సిఐ నాగార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. దాడుల్లో భాగంగా చింతలపాలెం మండలం ఎర్రకుంటతండాకు చెందిన ఆంగోతు గోపి, పద్య ప్రసాద్‌లు రఘునాథపాలెంకు 6 లీటర్ల సారా తరలిస్తుండగా సారాతోపాటు హీరోస్ప్లెండర్ బండిని సీజ్ చేశామన్నారు. అలాగే చింతలపాలెం మండలం ఎర్రకుంటతండాకు చెందిన గుగులోతు రమేష్ ఇంటి నుండి5 లీటర్ల సారా, 200 కిలోల బెల్లం స్వాధీనం చేసుకొని, 800 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి రమేష్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, సిబ ్బంది నాగరాజు, రుక్మారెడ్డి, నరేష్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.

## మసీద్‌పై ఆకర్షణీయంగా మినార్ నిర్మాణం

నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ ్డులో మసీద్‌పై మినార్‌ను ఆకర్షణీయ ంగా నిర ్మించారు. ఇటీవల జాన్ పహాడ్ రోడ్డు విస్తరణలో భాగంగా మసీద్ కొంతవరకు కూల్చివేతకు గురికాగా మిగిలిన భాగాన్ని పునర్ నిర్మాణం చేపట్టి మసీద్‌పై సుమారు 30 అడుగుల మేర మినార్‌ను నిర ్మించారు. మినార్‌ను విద్యుత్ దీప ాలంకరణ చేయగారాత్రి సమ యంలో విద్యుత్ దీపాలలో వెలిగిపోతు చూపరులను ఆకట్టుకుంటుంది. మసీద్‌కు ఒకవైపు ఈ మినార్ నిర్మాణం పూర్తిచేసినట్లు, మద్యలో రెండు మినార్‌లను నిర్మించినట్లు, మరొకవైపు ఇంకొక మినార్ నిర్మాణం చేపట్టి నాలుగు మినార్‌ల నిర్మాణం పూర్తి చేయనున్నట్లు మసీద్ నిర్వాహకులు తెలిపారు.

## చెరువుకు హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని తహసిల్దార్‌కు వినతి

నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త



మండలంలోని కల్లూరు గ్రామ శివారులోని సాయి చెరువుకు హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ చెరువు మత్స్యశాఖ సంఘం మంగళవారం తహసిల్దార్ సురగి సైదులుకు వినతిపత్రం అందజేశారు. చెరువుకు, శిఖంకు హద్దురాళ్లు లేకపోవడంతో చెరువు పక్క రైతులు మట్టిపోసి చదును చేస్తున్నారని, మరికొంత మంది రైతులు ఏకంగా బావులు తీస్తూ ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. తక్షణమే సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని, ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో చెరువు సంఘం అధ్యక్షులు రంగయ్య, కార్యదర్శి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, హుస్సేన్, లింగయ్య, రాములు, వెంకటమ్మ, పున ్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు మార్చి 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టిరాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీతిరుపతమ్మ తల్లి పవళింపు సేవా మహోత్సవం

మేళ్లచెరువు మార్చి 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీతిరుపతమ్మ, శ్రీగోపయ్యస్వామివారి ఆలయంలో, మండలంలోని వేపలమాదారం గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ, శ్రీగోపయ్యస్వామి ఆలయం లో మంగళవారం స్వామివారి అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్య క్రమాలలో భాగంగా పవళింపు సేవా మహోత్సవం, బోనాల సమర ్పణ, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, అభిషేకములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, వివిధ సాంస్కృతిక కార్య క్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ బత్తుల సాంబయ్య, పదిలోజు గోవిందాచార్యులు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, బండారుపల్లి రామకృష్ణ, కందుల సురేష్‌చౌదరి, బుడ్డి చిన్న,జనార్ధన్‌రావు, వెంకటేశ్వరరావు, చినపంగు నాగయ్య, అమరనాయిన కొండల్‌రావు, రాంశెట్టి శ్రీనివాసరావు, సుజాత బాలరాజు, బోగాల మోహన్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, తిరునాళ్ల జాతర కమిటిల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంఘబంధాలలో విబికేల అవినీతిపై విచారణ జరపాలని,కలెక్టర్‌కు ఫిర్యాదు

ఆత్మకూర్(ఎస్),26,మార్చి,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామంలో సంఘబంధాలలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని పాతర్లపహాడ్ సంఘబంధాం సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.పాతర్లపహాడ్ గ్రామంలో విలేజ్ బుక్ కీపర్(విబికె)లుగా గుంటూరు తిరుమలమ్మ,మద్దికుంట్ల రాధ, కొప్పుల మానసలు సంఘబంధంలో పని చేస్తున్నారని గత 10 సంవత్సరాలుగా వారు చెప్పిందేవేదంగా అమాయకులైన చదువురాని సంఘబంధ సభ్యుల బుక్కులను దగ్గర పెట్టుకుని వారిచేత సంతకాలు పెట్టించుకుంటున్నారని, పొదుపులో అప్పు తీసుకుంటే పర్సంటేజి రూపంలో ఇవ్వాలని,లేదంటే లోన్‌లు ఇవ్వమని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలాంటి అర్హతలు లేకున్నా వీరు విబికెలుగా కొనసాగుతున్నారన్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన బాడిని ఎన్నుకోవాల్సి ఉండగా, నిబంధనలను తుంగలో తొక్కుతున్నారన్నారు.అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి,కోశాధికారి, కార్యదర్శి విబికెలను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించి వెంటనే నూతన బాడీని ఏర్పాటు చేయాలన్నారు.తాళ్ల సింగారం గ్రామంలో ఎస్‌బిఐ శాఖలో దాదాపు 3కోట్ల రూపాయల అవినీతి జరిగిందని వార్తాపత్రికల్లో వచ్చాయన్నారు.గ్రామ సమభావనా సంఘాలలో పొదుపు చేస్తున్న మహిళా సంఘాలు 77 ఉన్నాయి.ఇవి అన్ని కలిపి 3సంఘ బంధాలుగా ఆర్థిక లావాదేవీలు జరుపుతున్నారని అన్నారు .ఎస్‌బి ఐఅకౌంట్‌లో లక్ష రూ పాయలు జమ



అయ్యాయని, అందులో తమ గ్రూప్ అధ్యక్షురాలు అకౌంట్‌కు 49 వేలు జమ అయినట్లు వచ్చిందని,మిగతా రూపాయలు ఎవరికీ జమ కాలే దని, లక్ష రూపాయలు సం ఘ ంబంధం విబికె గుంటూరు తిరుమలమ్మ మమ్మల్ని బ్యాం కువారిని మోసం చేసి,అట్టి రూపాయలను డ్రా చేసుకుని స్వప్రయోజనాలకోసం వాడుకుంటుందని,ఈ విషయంపై బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించగా, విబికె తీసుకున్నదని చెప్పారన్నారు.దీంతో విబికెను నిలదీయగా,దుర్భాషలాడినట్లు తెలిపారు.ఈ ముగ్గురు విబికెలు చేస్తున్న అవినీతిపై జిల్లా ఉన్నతాధికారి విచారణ జరిపి దోషులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పులి వినోద,బోలక పద్మ,భీమగాని రాధమ్మ, గాదగాని శోభ,పబ్బతి గంగమ్మ, యమగాని లక్ష్మి,గుంటూరు లలిత,గంగపురి స్వర్ణ,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం

నూతనకల్,26,మార్చి,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా వలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తోనుకునూరు సైదులు గౌడ్ మంగళవారం పేర్కొ న్నారు.ం రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పాలన చేపట్టిన వంద రోజుల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలలో 5 గ్యారెంటీలను అమలు చేశారన్నారు. నూతనంగా గృహ నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను సమీప ప్రాంతంలోని వాగులనుండి తీసుకువెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్‌లను ఆదేశించడం అభినందనీయం అని అన్నారు.గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులే ఇసుక దందా చేసిన రోజులలో సామాన్య ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేయడానికి అనుమతి ఇవ్వడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# ఘనంగా దుర్గామాత మహోత్సవం

తిరుమలగిరి, మార్చి 26, (ప్రభాతవార్త):-



తిరుమలగిరి మండలం కోట్యా నాయక్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుడిబండ తండాలో మంగళవారం నాడు దుర్గామాత మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు దుర్గామాత మహోత్సవ పర్వదినం సందర్భంగా గిరిజనులు ప్రజలు గ్రామంలో దుర్గామాతకు బోనాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఇళ్ళ ముందు మామిడాకుల తోరణాలతో అలంకరించి దుర్గామాతకు బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి నైవేద్యాన్ని సమర్పించారు సందర్భంగా గిరిజనులు సాంప్రదాయ నృత్యంలో చేసుకుంటూ విధులలో ప్రదర్శనగా వెళ్ళి దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరవత్ జుమ్మిలాల్ నాయక్, కోటియా నాయక్ తండా మాజీ సర్పంచ్ ధరావత్ హైమావతి రామోజీ, సుంకరి జనార్దన్,దాచేపల్లి వెంకన్న, తిరుమణి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాయమైన ఇసుక దంపు

తిరుమలగిరి, మార్చి 26, (ప్రభాతవార్త):-



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో బిక్కిరూ వాగు నుండి అక్రమంగా ఇసుకను తీసి మామిడి తోటలో దంపు చేశారు. ఇసుక దంపు చేశారని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు వచ్చి డబ్బులు సీజ్ చేశారు. మంగళవారం ఉదయం దంపు చేసిన ఇసుకను వేలంపాట ద్వారా అమ్ముతామని రెవెన్యూ అధికారులు పేపర్లో ప్రకటన ఇచ్చారు. తీరా మంగళవారం ఉదయం వేయడం లేదని ప్రకటించారు. వేలం వేయడానికి వచ్చినవారు వెళ్ళిపోయారు తీరా సమయానికి ఇసుక దంపును స్థానికులు కొద్దిమంది సిసి రోడ్ల నిర్మాణంలకు అవసరమని విక్రయించుచినట్లు ప్రకటించారు. ఇసుక దంపులు వేలంపాట వేయకుండా అమ్మడం వెనుక మతలబ్ ఏమిటని అర్థం కావడంలేదని ఈ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వేలం వేస్తే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చేదని స్థానికులు ఆరోపిస్తునారు. ఇసుక దంపు విషయంలో డబ్బులు చేతులు మారాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు ఈ సంఘటనపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు చెప్తున్నారు. ఇసుక దంపుపై అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థులు కోరుతూన్నారు. ఎదొచ్చగా అక్రమ ఇసుక రవాణా. తిరుమలగిరి మండలంలో అనంతారం నందపురం తాటిపాముల గ్రామాల నుండి బిక్కెరి వాగు నుండి ప్రభుత్వ అనుమతుల పేరుతో వందల ట్రిప్పులలో ఇసుక రవాణా సాగుతుందని అక్రమ రవాలను అధికారులు డబ్బులు తీసుకొని పర్మిషన్ ఇస్తున్నారని ఇక్కడ ప్రజల ఆరోపిస్తున్నారు. ఇతర మండలాలకు తరలించి వేలాది రూపాయలు కొల్లగొడుతున్నారని ఇప్పటికైనా అధికారులు అడ్డగోలుగా పర్మిషన్ ఇవ్వొద్దని అధికారులను ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా అధికారి కుమార స్వామి

నాగారం, మార్చి 26, (ప్రభాతవార్త):-

రాష్ట్ర ప్రభుత్వం పశువుల్లో వచ్చే గాలు కుంటు వ్యాధి నివారణకు అందించే ఉచిత టీకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా 350 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహసంచాలకులు వెంకన్న తుంగతుర్తి సహసంచాలకులు రవి ప్రసాద్ డాక్టర్ బత్తుల రవి, ఫణిగిరి ఎల్ఎస్ఎటి మురళి, అటెండర్ మధుసూదన్ మరియు గోపాలమిత్ర లింగమల్లు తదితరులు పాల్గొన్నారు






మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

# ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలి

తిరుమలగిరి,26,మార్చి,(ప్రభాతవార్త):



ప్రశాంతమైన,పారదర్శక ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను విధిగా,తుచ తప్ప కుండా పాటించాలని ఎస్ఐ కైగూరి వీర శేఖర్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఆదర్శ ప్రవర్తన నియమావళి అమల్లో ఉందని, దానిని అమలు చేసేందుకు పోలీస్ శాఖ పరంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి పటిష్ట నిఘా పెంచిందన్నారు.అందులో భాగంగా వాహన తనిఖీలలో భాగంగా అక్రమ మద్యం,డబ్బు తరలించకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతోపాటు పెట్రోలింగ్ పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా బెల్టు షాపులను నియంత్రించి, ఓటర్లను ప్రలోభ పెట్టకుండా డబ్బు పంపిణీ,వ్యక్తిగత,మత,కులపరమైన రాజకీయ ప్రసంగాలు చేయకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు,రాజకీయ సమావేశాలు నిర్వహించవద్దని,అందుకు ముందుగా సువిధ యాప్ ద్వారా అనుమతులు పొందాలన్నారు. 50 వేలకు మించి నగదు తరలించేవారు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించడంతోపాటు తీవ్రమైన నేరాలకు పాల్పడినవారు, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నిబంధనలను అమలు పరిచే క్రమంలో పోలీసులకు సహకరించాలన్నారు. గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

# భువనగిరి ఎంపి టికెట్ చెవిటి వెంకన్నయాదవ్‌కు ఇవ్వాలి

నూతనకల్,26,మార్చి,(ప్రభాతవార్త):



భువనగిరి పార్లమెంటు టికెట్ బిసి బిడ్డ అయిన చెవిటి వెంకన్నయాదవ్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జటంగి గణేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,రైతు బిడ్డ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలు సైతం అడ్డుపెట్టి నిరంతరం ప్రజ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్‌కు భువనగిరి ఎంపి టికెట్‌ను కేటాయించాలన్నారు., లింగయ్య,సతీష్,భూపతి వెంకన్న,మురళి ,వీరయ్య, లింగయ్య,న తీష్,సంతో ష్,తదితరులు పాల్గొన్నారు.

# రమేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్,26,మార్చి,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన కార్పోరేషన్ చైర్మన్ నియామకాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన పటేల్ రమేష్ రెడ్డిని ధర్మపురం గ్రామానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు కోరాటి వెంకటేశ్వర్లు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరికి చెందిన లక్ష్మి ఇండస్ట్రియల్ వర్క్ ప్రొప్రైటర్ నకిరేకంటి కృష్ణ,పలువరు ఉన్నారు.

# ఏ ఒక్క అభివృద్ధి పనిని రద్దు చేసే ప్రసక్తే లేదు

## -ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**భువనగిరి, ప్రభాతవార్త ::** గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనలు చేసిన, ఉత్తర్వులు ఇచ్చిన సదరు పనులను రద్దు చేసే ఆలోచనే లేదని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నియోజకవర్గంలో అప్పటి పాలకులు ఎన్నికల తాయిలాల నిమిత్తం కులసంఘాల భవనాలు, ఇతర అభివృద్ధి పనులు నిధులు లేకున్నా మంజూరు చేశారని, అయినా సదరు పనులను రద్దు చేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఇటీవలనే రాష్ట్ర ముఖ్యమంత్రి గేట్లు తెరిచారని, త్వరలోనే 26 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల లోపే నియోజకవర్గంలో ఆ పార్టీ మిగలదని, ఉండేది ప్రజాపాలనేనని అన్నారు. పార్టీల తారతమ్యం లేకుండా సంక్షేమ అభివృద్ధి పనులను మంజూరు చేస్తున్నామని అన్నారు. ఎల్‌వోసీలు, సీఎం రిలీఫ్ ఫండ్‌లకు ఎటువంటి పైరవీలు లేకుండానే నేరుగా లబ్ధిదారులు సైతం అందుకు సంబంధించిన బిల్లులు ఇచ్చి ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలన్నారు తాను ఎన్నికైన 100 రోజుల్లోనే 1000 ఎల్‌వోసీలను ఇప్పించడం జరిగిందని, రూ.3కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్‌లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. త్వరలోనే గుండాల మండలానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు గుండాల మండలం తుర్కలాషాపురం గ్రామం నుంచి వయా బంజరబావి మీదుగా కొత్తకొండూరుకు వెళ్ళే దారి మధ్యలో గల బిక్కేరువాగుపై బ్రిడ్జి నిర్మాణం పనులకు మోక్షం కలిగించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న రేషన్‌షాపులను భర్తీ చేయించి ఇంచార్జ్ వ్యవస్థను తొలగించడం జరుగుతుందన్నారు.

## భువనగిరి ఎంపీ టికెట్‌ను బీసీ నాయకుడు చెల్లా తేజకు కేటాయించాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త:** బీసీ యువ నాయకుడు చల్ల తేజకు భువనగిరి పార్లమెంటు ఎంపీ సీటును కేటాయించాలని తుర్కపల్లి మండల మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, ములకలపల్లి మాజీ ఎంపీటీసీ ఉమ్లా నాయక్‌లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ యువ నాయకుడు చల్లా తేజకు ఎంపి టికెట్ కేటాయించాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో నిరంకుశ పాలన, తెలంగాణ దొరల పాలన అంతం అందించాలని, తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాలని, అతి చిన్న వయసులోనే తెలంగాణ రాజకీయాల్లోకి అడుగు పెట్టిన చల్ల తేజకే భువనగిరి ఎంపీ టికెట్‌ను కేటాయించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఎంపీ కోమటిరెడ్డి బ్రదర్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాతలు అండదండలతో పేద ప్రజలకు, బడుగు, బలహీన వర్గాలకు గత ఐదు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్యే గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన చల్లా తేజను గుర్తించి ఎంపీ టికెట్ కేటాయించాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు, కార్యకర్తలు అన్ని పార్లమెంట్ కంటే భువనగిరి ఎంపీ స్థానంలో బీసీ ఓట్లు అత్యధికంగా ఉన్నందున ఎంపీ స్థానాన్ని బీసీ వర్గానికి చెందిన చల్లాతేజకు ఇచ్చిన పక్షాన అందరం కృషి చేసి గెలిపిస్తామని అన్నారు. గెలుపుతో పాటు సోనియా గాంధీ ఆశీస్సులతో రాబోవు ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీని గెలిపించుకుంటామని అన్నారు. ఇక్కడి ప్రజలు మొత్తం కాంగ్రెస్ పక్షాన సుముఖత చూపిస్తున్నారని అన్నారు. చల్ల తేజ గత ఐదు సంవత్సరాల నుండి ప్రతి మండలంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను, స్టడీ మెటీరియల్‌ను యువకులకు ప్రత్యేకంగా క్రీడా వస్తువులను అందజేస్తూ అనేక సామాజిక కార్యక్రమాల్లో ముందుంటున్నాడని అన్నారు. రాబోవు కాలంలో ఇలాంటి యువతకు టికెట్ ఇవ్వడం పట్ల గెలుపు సులభం అవుతుందని అన్నారు. పార్టీలో పనిచేస్తూ అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న చల్ల తేజకు టికెట్ ఇచ్చిన పక్షాన గెలిచి జిల్లా అభివృద్ధికి అనేక విధాలుగా కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో లునావత్ నరేందర్, ధర్మావత్ విజయ్, లావూరి తిరుపతి, బానోతు నాగేష్, ధరావత్ దేవేందర్, ధరావత్ హుస్సేన్, లునావత్ సుమన్, లక్ష్మణ్, సుమన్, కోటేష్, గిరిజన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం దుర్గా పల్లి మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 24 గంటలు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డబ్బులు ఉన్నా లేకున్నా పేద ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి, ప్రభుత్వం పరంగా దాడులు లేకుండా నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, జిల్లా ఈసీ మెంబర్ రాజ్‌కుమార్, జిల్లా సభ్యులు పెంటయ్య, ఉపాధ్యక్షుడు బాలయ్య, కృష్ణ, సంతోష్, కృష్ణ, నరేష్, నాగేష్, షరీఫ్, సత్యం, లక్ష్మణ్, బాలచంద్రం దుర్గయ్య, ఎల్లేష్, గంగరాజు, రవిశేఖర్, యూసుఫ్ పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నియంత్రణలో డాక్టర్ విజయ్‌కి అవార్డు

**మోటకొండూర్ ప్రభాతవార్త:**




మోటకొండూర్ ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో క్షయ వ్యాధి నిర్ధారణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదటి స్థానంలో నిలిచినందుకు మోటకొండూర్ వైద్యాధికారి డాక్టర్ విజయ్‌కి జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ పాపారావు అవార్డు, ప్రశంసా పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడానికి సహకరించిన సూపర్వైజర్‌లు, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎంలు, ఆశాలు, ఇతర సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత 2025 సంవత్సరం వరకు క్షయ వ్యాధిని నిర్మూలించడానికి అందరూ కృషి చేయాలని తెలిపారు.




## యువకుడు ఆత్మ హత్య



**ఆలేరు ప్రభాతవార్త:** ఆలేరు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డుకు చెందిన ప్రైమరీ స్కూల్ గ్రౌండ్ ఆవరణంలో యువకుడు ఠాకూర్(28) చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక వెంకట శ్రీను తెలిపారు. తన భార్య సునీత తెలిపిన వివరాల ప్రకారం పని పాట లేకుండా ఇంటికి రాకుండా ప్లాస్టిక్ డబ్బాలు, కాగితాలు వేరుకుంటూ ఆ డబ్బులతో మద్యానికి బానిస అయిపోయానని ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు.

## బీజేవైఎం మండల కమిటీ ఎన్నిక

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



మంగళవారం బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో బీజేవైఎం నూతన కమిటీని బీజేవైఎం మండల అధ్యక్షులు పైళ్ళ ప్రశాంత్ అధ్యక్షతన నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఆకుల రవీందర్, శివరాత్రి మహేష్, గంగారం సాయికుమార్, ఏలూరి పవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లోడి మహేష్ గౌడ్, కార్యదర్శులుగా యాస మహేష్, తాటికొండ సందీప్, మల్లెల మహేష్, కోశాధికారిగా చామకూర సాయి, అధికార ప్రతినిధిగా పొన్నగాని సూర్య ప్రకాష్, సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా లోడి మణికంఠ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడి సాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు లోడే వెంకటయ్య, బూత్ అధ్యక్షులు వినయ్, మహేష్, బండారు సాయి, ముప్పిడి ప్రవీణ్, బొజ్జ పవన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని హుండీ ఆదాయం రూ.2,85,02,418

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి 35 రోజుల హుండీ ఆదాయం మంగళవారం కొండకింద గల సత్యనారాయణ స్వామి వ్రతం మండపంలో ఆలయ అధికారులు లెక్కించారు. ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం 35 రోజులు హుండి ఆదాయం రూ.2,85,02,418 వచ్చినట్లుగా తెలిపారు. వీటిలో 425 గ్రాములు బంగారం, 5.960 కేజీల వెండి వచ్చినట్లుగా తెలిపారు. 2,697 అమెరికా డాలర్లు, 85 ఆస్ట్రేలియా డాలర్లు, 30 ఇంగ్లాండ్ పౌండ్స్, 20 యూఏఈ దిరమ్స్, 120 యూరోప్ యూరోలు, 24 మలేసియా రింగిట్స్, 10 నేపాల్ రుపీస్, 35 కెనడా డాలర్లు, 5 భూటాన్, 1000 ఉజ్బేకిస్తాన్ సొమ్, 5 జార్జియా, 2 కతర్ రియల్‌లు, 27 సౌదీ అరేబియన్ రియల్‌లు, 100 ఒమన్ బైసాలు సమకూరినట్లు వెల్లడించారు.



# క్షయవ్యాధి నివారణకు పూర్తి వైద్యం అందుబాటులో ఉంది

## మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 26 ప్రభాతవార్త

ప్రజలలో క్షయ వ్యాధిపై పూర్తి అవగాహనను పెంపొందించాలని మండల వైద్యా ధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలపరిధిలోని లింగగిరిలో క్షయవ్యాధి నిర్మూలన ర్యాలీ అనంతరం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ క్షయవ్యాధిని పూర్తిగా నివారించేందుకు ప్రభావవంతమైన చికిత్స అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. క్షయవ్యాధిని కొందరు కళంకంగా భావిస్తున్నారని ఈ భ్రమను పోగొట్టాలన్నారు. మన చుట్టుపక్కల రెండు వారాలకు మించి దగ్గు, రాత్రివేళల్లో చెమటలు పట్టడం, బరువు తగ్గటం, ఆకలి మందగించడం, తెమడలో రక్తజీరలు వంటి లక్షణాలు కలిగినటువంటి వారు ఉంటే వారిని మీ దగ్గరలోని ఆరోగ్యకేంద్రాన్ని స ందర్శించి పరీక్షలు చేయించుకోవాలని సూచించాలన్నారు. ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచిత మందులు,




రోగులకు పోషకాహార నిమిత్తం నెలకు రూ.500లు వారి చికిత్సకాలంలో ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో పద్మ, హెచ్ఈవో గజగంటి ప్రభాకర్, ఎన్‌టిఎస్ మమత, ఇందిరాల రామకృష్ణ, యు.శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఆరోగ్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తికి పరామర్శ


మఠంపల్లి మార్చి 26 ప్రభాతవార్త



మండలంలోని గ్రామపంచాయితీలో పంప్ ఆపరేటర్‌గా పని చేస్తున్నటువంటి రాయిరాల చిన బాలశౌరికి అనారోగ్య కారణాలతో వెన్నెముకకు శస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగింది. మంగళవారం సిఐటియు జిల్లా కమిటి సభ్యులు సయ్యద్‌రన్‌మియా, మఠంపల్లి మండల అధ్యక్షులు ఇంటి రవి, పలువురు గ్రామపంచాయితీసిబ్బంది ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పండ్లు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైసయ్య, దేవదానం, గురవారెడ్డి, రహీం, సంతోషం, సామ్రాజ్యం, వినోద్, రాకేష్, ప్రభాకర్, చార్లెస్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పసుపు కుంకుమ ఊరేగింపు మహోత్సవం

మఠంపల్లి మార్చి 26 ప్రభాతవార్త



మండలంలోని బక్కమంతులగూడెంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయంలో పసుపు కుంకుమ ఊరేగింపు మహోత్సవ కార్య క్రమం కన్నులపండువగా జరిగింది. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ నాగేశ్వరరావు దంపతులను పలువురు ఘనంగా సన్మానించారు. చింతారెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం హర్షించదగ్గవిషయమన్నారు. కోలాటం వేసే మహిళలకు చీరెలను బహుకరించారు. ఎంపిటిసి చింతారెడ్డి నాగిరెడ్డి, నర్సింహారావు, పూర్ణచందర్‌రావు, బోగాల వీరారెడ్డి, సీతారాంరెడ్డి, గునగంటి వీరస్వామి, నిమ్మల బొర్రయ్య, ముడెం ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

# హుజూర్ నగర్




హుజూర్‌నగర్‌టౌన్, హుజూర్‌నగర్ రూరల్, మఠంపల్లి

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 26 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామివారికి పంచామృత అభిషేకాలు

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీవేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వా రి పంచామృత అభిషేకాలు మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ఈవో ఎంపి.లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకు లచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారి పూజా కార్యక్రమానికి సహకరించిన కొత్త ప్రవీణ్‌కుమార్ గుప్త, నారపురాజు రంగనాయకమ్మ, గండెల వెంకటనారాయణ, అయ్యదేవర అరుణశ్రీ, కీత నర్సింహారావు, కం చిరాజు సాయి శ్యామ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీ షకుమారాచార్యులు, మనోహరాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధపోరాట యోధుడు ధర్మభిక్షం

## -కల్లుగీత పనివారల సంఘం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 26 ప్రభాతవార్త

తెలంగాణ సాయుధపోరాట యోధుడు, పేద, బడుగువర్గాల హక్కుల పోరాటయోధుడు కామ్రేడ్ ధర్మభిక్షం అని కల్లుగీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు పాలకూరి బాబు అన్నారు. కామ్రేడ్ ధర్మభిక్షం 13వ వర్ధంతిని హుజూర్‌నగర్ పట్టణంలో కల్లుగీత పనివారల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు పాలకూరి బాబు మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల అవగాహన ఉన్న గొప్ప నాయకుడు ధర్మభిక్షం అన్నారు. కల్లుగీత పనివారల సమస్యల సాధనకు దేశవ్యాప్తంగా సంఘాలను స్థాపించి పోరాటాల ద్వారా వారి సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించడంలో ఆయన పాత్ర ఉందన్నారు. ఆయన ఆశయసాధన కోసం కల్లుగీత పనివారల సంఘం నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో దొంతగాని సత్యనా రాయణ, బెల్లంకొండ చిరంజీవి, సోమగాని క్రిష్ణ, చెన్నగాని సైదులు,



చెన్నగాని లింగయ్య, గుండు పాపులు, బాలెబోయిన సత్యనారాయణ, నర్సింగ్ కాశయ్య, క్కడపు లింగయ్య, సత్యనారాయణ, శంకర్, నర్సయ్య, నాగార్జున, ధనమూర్తి, పెద్దోడు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, జెర్సీల పంపిణీ

నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో బీసి గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, జూనియర్ ఖోఖో జెర్సీలను సోనిమ సత్రు సేవాసమితి ఎంఈవో మిరా ్యలగూడ వారు ఉచితంగా పంపిణీ చేశారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచిగా పరీక్షలు రాసి 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించి అటు తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార ్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటప్పయ్య, ఉపాధ్యాయుల బృందం,



మరియు అడ్వకేట్ శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాను సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి, మార్చి 26 (ప్రభాతవార్త):

పశువులలో వచ్చే ప్రమాదకరమైనటు వంటి గాలికుంటు వ్యాధి టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి కుమారస్వామి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పశు వైద్యశాలను ఆకస్మికంగా గాలికుంటు వ్యాధి టీకాలను పరిశీలించారు. అనంతరం ఆన్‌లైన్‌లో టీకాల నమోదును పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు నిండిన ప్రతి పశువుకు టీకాలను తప్పకుండా వేయించాలన్నారు. ఈ వ్యాధి గర్భం దాల్చిన పశువుల్లో వచ్చినట్లయితే కడుపులో దూడలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. పాలిచ్చే పశువులకు ఈ వ్యాధి సోకినట్లయితే పూర్తిగా పాలు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే ఈ టీకాను రైతులు సద్వినియోగం చేసుకుని తమ పశువులను కాపాడుకోవాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డా.రవిప్రసాద్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవీన్, డాక్టర్ మమత, సిబ్బంది సుష్మ, మహేష్, బుచ్చిబాబు, రైతులు భిక్షం, కిరణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌లో తుంగతుర్తి సంత వేలంపాట

**-ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన తుంగతుర్తి కార్యదర్శి**

తుంగతుర్తి, మార్చి 26 (ప్రభాతవార్త):

దేశంలో అత్యుత్తమైన పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ఎన్నికల కోడ్ పడగానే ప్రభుత్వానికి సంబంధించిన ఎటువంటి అభివృద్ధి పనులు, వేలంపాటలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగని తరుణంలో ఏకంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని సంతకు ఏకంగా రూ.7లక్షల83వేలకు వేలంపాట నిర్వహించిన కార్యదర్శి చేసిన ఘన నిర్వాకం అధికారులకు కూడా మైమరిపించింది. జరిగిన వేలం పాట దృశ్యాన్ని డీపీవో దృష్టికి తీసుకపోగా, ఎన్నికల కోడ్ ఉన్నందున తక్షణమే రద్దు చేయాలని తెలపడంతో ఎంపీడీవో ఆదేశాల మేరకు తక్షణమే వేలంపాట



రద్దు చేశారు. ఏది ఏమైనా తుంగతుర్తి కార్యదర్శి అత్యుత్సాహం ప్రదర్శించడం గమనార్హం. జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరపాలని రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.

# గురజాలలో ఘనంగా హోమాలు మంటప పూజలు

శాలిగౌరారం (ప్రభాతవార్త):



శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాదేశ్వర స్వామి పునఃప్రతిష్ట మహోత్సవంలో భాగంగా 2వ రోజు మంగళవారం మండపం దేవత పూజలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. విగ్రహాల కలశ స్థాపనలు, గురుప్రార్థనలు చేపట్టారు. బుధవారం ఉదయం విగ్రహ ప్రతిష్టలు, ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమాలతో పాటు చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో 3 వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు కొడవకంటి సుబ్రహ్మణ్యశర్మ, కమిటీ సభ్యులు గుండా శ్రీనివాస్, మారం వేణుగోపాల్ రెడ్డి, పొన్నెబోయిన వెంకన్న, నక్క మల్లేష్, కోక యాదయ్య, గూని మల్లయ్య, కమ్మంపాటి వీరయ్య, యల్మకంటి యాదయ్య, ఆలకుంట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

అడ్డగూడూరు (ప్రభాతవార్త):

క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీని మంగళవారం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.. క్షయ వ్యాధి లక్షణాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం రావడం, బరువు తగ్గడం ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ బారినపడిన రోగులు 6 నెలల వరకు వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా మందులను తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శారద, సరోజనమ్మ, రమణారెడ్డి, రాజీవ్, ఏఎన్ఎంలు మరియా, విజయ, రామ, లలిత, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మభిక్షం ఆశయాలను సాధిద్దాం

మోత్కూర్ (ప్రభాతవార్త):



భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సీనియర్ నాయకులు, గీతా పనివారల సంఘం జాతీయ అధ్యక్షులు, స్వాతంత్ర సమరయోధులు అయినటువంటి కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 13వ వర్ధంతిని మోత్కూర్ కెఆర్ భవన్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీట జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చావల అంజయ్య పాల్గొని ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మోత్కూర్ మండల కార్యదర్శి అనెపు వెంకట్, మోత్కూర్ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి గొలుసుల యాదగిరి, అన్నెపు కిష్టయ్య, మల్లెబోయిన బుచ్చయ్య, తాడూరు లక్ష్మీ నరసయ్య, ఎండి.అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్‌ను కలిసిన మోత్కూరు కాంగ్రెస్ నాయకులు

మోత్కూర్ (ప్రభాతవార్త):

టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మంగళవారం మోత్కూరు యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, పుల్లవు సమ్మయ్య, పులి పలువుల లెనిన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్‌కుమార్, సుంకిశాల అనిల్, యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ మండల అధ్యక్షుడు అన్నెపు పవన్, రాంపాక పరశురాములు, పల్లపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ఘనంగా సాంబశివుడి వర్ధంతి

తిరుమలగిరి, మార్చి 26, (ప్రభాతవార్త):-



మావోయిస్టు నేత టిఆర్ఎస్ పొలీటీ బోర్డు సభ్యులు సాంబశివుడి 13వ వర్ధంతిని సాంబశివుడు, రాములు అభిమాన సంఘం ఆద్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మండళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం అద్యక్షులు నారీ పరమేష్ మాట్లాడుతూ సాంబశివుడి జయంతి వర్ధంతిలను ప్రభుత్వ పరంగా నిర్వహించాలని, ఆయన విగ్రహాన్ని ట్యాంకు బండిపై ఏర్పాటు చేయాలని, సాంబశివుడి పేర్ల ఆడిటోరియం నిర్మించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ కందుకూరి సోమన్న, మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్దన్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంప్రభు, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ బొమ్మగాని 13వ వర్ధంతి

తిరుమలగిరి, మార్చి 26, (ప్రభాతవార్త):-



తిరుమలగిరి చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 13వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి మట్లాడారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, కల్లుగీత పరివారం జాతీయ అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రజా నాయకుడిగా కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం ప్రజలలో స్థిర స్థానం సంపాదించారని అన్నారు. గీత కార్మికులకు చెట్టు పన్ను రద్దు ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి పడితే వారికి నష్టపరిహారం, కల్లును శీతల పానీయంగా గుర్తించాలని వారికి ఇన్సూరెన్స్ కోసం, హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని అన్నారు. భిక్షాటన చేసి హాస్టల్స్, స్కూల్ పెట్టి చదివించిన గొప్ప విద్యా దానం చేసిన నాయకుడు చాలామంది పేదవాలకు ఉచితంగా చదువు చెప్పి వారిని వివిధ ఉద్యోగాలలో పెద్ద స్థాయిలో నిలిపిన గొప్ప చరిత్ర గల వ్యక్తి అంతటి చరిత్ర గతల వ్యక్తి మూడు సార్లు, ఎంపీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రజల్లో గెలిచి చట్టసభల్లో ప్రజా హక్కులు కోసం పోరాడి వారి సమస్యలను సాధించిన గొప్ప మహనీయుడు. సిపిఐ మండల కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, సామాజిక తెలంగాణ అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ప్రభు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన కల్వల మాధవి

మోత్కూర్ (ప్రభాతవార్త):



మోత్కూర్ మండలానికి చెందిన కల్వల మాధవి రాజనీతి శాస్త్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. కాకతీయ విశ్వవి ద్యాలయ రాజనీతి శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ బి.సంజీవరెడ్డి పర్యవేక్షణలో స్టేట్ డెవలప్మెంట్ అండ్ డిస్ప్లే స్మెంట్ ఏ స్టడీ ఆఫ్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. మాధవి ప్రస్తుతం కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందిన మాధవిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజిరెడ్డి, అధ్యాపకులు పలువురు అభినందించారు.

## పాలడుగు యాదయ్య మృతదేహానికి నివాళులర్పించిన వీరేశం

నకిరేకల్, మార్చి 26, (ప్రభాతవార్త):-



నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన పాలడుగు యాదయ్య అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు మరియు ఇటీవల మరణించిన రూపని నరేందర్ కోన రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

## ట్యాంక్‌బండ్‌పై ధర్మ బిక్షం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

చిట్యాల, మార్చి 26, (ప్రభాతవార్త):



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, గీత కార్మిక నాయకుడు, మాజీ ఎంపి బొమ్మగోని ధర్మబిక్షం విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడిగెసైదులు గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని కనకదుర్గ సెంటర్‌లో 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, బొలుగూరి లింగయ్య, ఎస్‌కె షరీఫ్, దేశగోని బాలరాజ్, మేకల బిక్షం, గుండాల సత్తయ్య, కూనూరి పాపయ్య, స్వామి, సీమ వెంకటేశం, సగాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ మహిళలపై దాడి హేయమైన చర్య: కూనూరు సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల, మార్చి 26, (ప్రభాతవార్త):



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా చెంగిచెర్లలో సోమవారం హోలీ పండుగ సందర్భంగా హిందూ మహిళలు జై శ్రీరామ్ పాట పెట్టుకొని హోలీ ఆడుతున్న సందర్భంగా అక్కడికి పెద్ద ఎత్తున వచ్చిన అన్యమతస్తులు అల్లరి మూకలు హిందూ మహిళలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు, బిజెపి నేత కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో గాని తెలంగాణ రాష్ట్రంలో గాని హిందూ ప్రజలకు అండగా బిజెపి పార్టీ, ప్రధాని నరేంద్రమోడీ ఉంటారనీ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ ఎంపి స్థానాలు బిజెపికే గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## లక్ష్మీ నరసింహ ఆలయంలో కుంకుమార్చన



**మునగాల ప్రభాతవార్త:** మండల పరిధిలోని రేపాల లక్ష్మీనరసింహ ఆలయంలో మంగళవారం కుంకు మార్చన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శివలూరి రామకృష్ణ చార్యులు మహిళలతో కుంకుమార్చిన చేపట్టి స్వామివారి కృపకు పాత్రులు అయ్యే విధంగా వేదమంత్ర పండితో చిన్న మధ్య పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు అంజమ్మ, కృష్ణవేణి, పార్వతి, పద్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వేముల పరామర్శ

చిట్యాల రూరల్, మార్చి 26, (ప్రభాతవార్త):



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి జనార్ధన్ అమ్మమ్మ జనపాల చిన్న ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆ గ్రామంలోని ముత్తమ్మ నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులు, బంధువులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మా, జిల్లా నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు నాయకులు బొడ్డు శ్రీను, పందుల గోపాల్, కురుపటి లింగయ్య, మేడబోయిన శ్రీనివాస్, గంగాపురం వెంకన్న, మేడి మణెమ్మ, గంగాపురం భూపాల్, గంగాపురం లక్ష్మణ్, కంబాలపల్లి లింగస్వామి, పాలకూరి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేడి ప్రియదర్శిని

చిట్యాల రూరల్, మార్చి 26, (ప్రభాతవార్త):



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని నియమితులయ్యారు. ఆపార్టీ అధినేత్రి బెహెన్ జి కుమారి మాయవతి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఆమెను నియమిస్తూ మంగళవారం జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఇటీవల జరిగిన 2023 శాసనసభ ఎన్నికల్లో బిఎస్‌పి అభ్యర్థిగా పోటీ చేశారు. గత కొంతకాలంగా బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ గత మూడేళ్ళుగా నియోజకవర్గంలోని ప్రతి గడప గడపకు ఏనుగు గుర్తును తీసుకెళ్ళామన్నారు. బహుజనుల కోసం కొట్లాడే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని బహుజనులంతా ఏకతాటిపైకి వచ్చి అన్ని రంగాల్లో తమ వాటా సాధించుకోవాలన్నారు. తనకు రాష్ట్ర కమిటిలో చోటు కల్పించిన నేషనల్ కో ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యుడు రాంజీ గౌతం, రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్‌లతో పాటు తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే వీరేశంను కలిసిన వంశరాజ్ సంఘం నాయకులు

రామన్నపేట, మార్చి26 (ప్రభాతవార్త



వంశరాజ్ సంక్షేమసంఘం మండల నూతన కార్యవర్గం మంగళవారం జిల్లా కాంగ్రేస్ నాయకులు పూస బాలకిషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం నివాసంలో ఆయనను కలుసుకుని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు శ్యామల సత్తయ్య మాట్లాడుతూ వంశరాజ్ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, సంఘం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారి దుర్గయ్య, ఒంటెద్దు రమేష్, చింధం భిక్షం, శ్యామల నాగరాజు, ఒంటెద్దు ఆనంద్, శ్యామల గణేష్, చిందం యాదగిరి, శ్యామల మహేష్, శ్యామల బుచ్చయ్య, ఒంటెద్దు బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మభిక్షం 13వ వర్ధంతి

రామన్నపేట, మార్చి26 (ప్రభాతవార్త



గీతాపనివారం సంఘం జాతీయ నాయకులు తెలంగాణ సాయుధ పోరాట సమరయోధులు బొమ్మగాని ధర్మభిక్షం 13వ వర్ధంతిని మంగళవారం సి.పి.ఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో గీతాపనివారల జిల్లా నాయకులు బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమళ్ళ వెంకటయ్య, లగ్గోని యాదయ్య, గంగాపురం యాదయ్య, భూపతి నర్సింహ, చెరెరుకు శివరాజ్, కూనూరు సుధాకర్ పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-డాక్టర్ లక్ష్మీ ప్రసన్న



**అనంతగిరి ప్రభాతవార్త:** త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురవరం డాక్టర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని తెలిపారు. క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ హరినాథ్, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ శ్రావణి, ఆరోగ్య విస్తరణ అధికారి సురేందర్, పబ్లిక్ హెల్త్ నర్స్ కళావతి, హెల్త్ సూపర్వైజర్ విజయకుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీదేవి, విజయ, మంజుల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మభిక్షం వర్ధంతి

నేరేడుచర్లటౌన్ మార్చి 26 (ప్రభాతవార్త



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ ధర్మభిక్షం 13వ వర్ధంతిని నేరేడుచర్లలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్య.కా.సం. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు, సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, వ్య.కా.సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, బిసి సంక్షేమసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిబెల్లంకొండ గోవిందుగౌడ్, ఏఐటియుసి మండల అధ్యక్షులు ఊదర వెంకన్న, సిఐటియు మండల కార్యదర్శి నీలా రామూర్తి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్మరాజు వెంకట్, ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి అయిల నాగేశ్వరరావు, ఆనగంటి మీనయ్య, కర్రి సతీష్‌రెడ్డి, కుంకు తిరుపతయ్య, మదార్, లింగయ్య పాల్గొ న్నారు.

# ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతా





**-ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**భువనగిరి, ప్రభాతవార్త :** సాగు, త్రాగునీటి వనరులను తెప్పించి ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం ఆయన ప్రజాపాలనకు వంద రోజులు ప్రజానాయకుడికి వంద ప్రశ్నలు అనే అంశంతో భువనగిరిలో నిర్వహించిన మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గడీల పాలనను బద్దలు కొట్టి ప్రజాపాలనకు తీర్పునిచ్చిన నియోజకవర్గ ప్రజల రుణం మర్చిపోనని బీర్ల అయిలయ్య ఉద్ఘాటించారు. నేను నాయకుడిని కాదు ... ప్రజా సేవకుడిని మాత్రమేనని అన్నారు. ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్న మీడియా ప్రతినిధుల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. వంద రోజుల ప్రజాపాలనలో వంద కోట్ల నిధులు తీసుకుని వచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని ఉపాధి హామీ పథకం కింద రూ.11.39కోట్ల సీసీ రోడ్ల నిర్మాణం పనులను పూర్తి చేయడం జరిగిందని, రూ.15కోట్లతో కొలనుపాక వయా జైన్‌టెంపుల్ నుంచి బచ్చన్నపేట వరకు డబుల్‌రోడ్డు లైన్ పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆలేరు పట్టణంలో రూ.3.5కోట్లతో కొలనుపాక రైల్వే అండర్‌పాస్ పనులను వేగవంతం చేయడం జరిగిందని, డీఎంఎఫ్ 2 ద్వారా రూ.2.36కోట్ల నిధులతో పలు గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలకు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్లు, ఎస్‌డీఎఫ్ నిధుల కింద రూ.1.8కోట్లతో గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి నిదులు మంజూరు చేయడం జరిగిందన్నారు. బొమ్మలరామారం మండల చిరకాల కోరిక సమస్య పరిష్కారానికి రూ.18కోట్లతో టీడబ్ల్యూ రోడ్డు నుంచి చీకటి మామిడి వయా వనపర్తి వరకు, ఆర్ అండ్ బీ డబుల్ లైన్ రోడ్డుకు రూ.18కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. తుర్కపల్లి మండలంలో ఎస్టీఎస్‌డీఎఫ్ నిధుల కింద రూ.3కోట్లతో రంగారెడ్డి కుంట తండా నుంచి కుజ్జవాణికుంట తండా, కొట్టిమర్రి తండా నుంచి నాగాయపల్లి బీటీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ పనులను ఏర్పాటు చేయడంతో పాటు తాత్కాలికంగా భువనగిరి పాత కలెక్టరేట్‌లో మెడికల్ కాలేజీ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రూ.10కోట్లతో నియోజకవర్గంలో చెక్‌డ్యాంలు, హెచ్‌ఎండీఏ నిధుల కింద బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, రూ.50కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, రూ.120 కోట్లతో ఆర్ అండ్ బీ శాఖ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. 100 రోజుల ప్రజాపాలనలో నియోజకవర్గం పరిధిలోని 112 గ్రామాలను పర్యటించి ప్రజాసమస్యలను తెలుసుకుని పరిష్కరించడం జరిగిందని అన్నారు. గంజాయి నిర్మూలనకు సంబంధిత అధికారులతో మాట్లాడి, గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి 100 రోజులకు ఒకసారి మీట్ ద ప్రెస్ కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి సూచనలు, సలహాలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని విలేకర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంతో పాటు సదరు సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు జనగామ ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, యాదగిరిగౌడ్, జడ్పీటీసీ కొడితాల నరేందర్‌గుప్తా, ఆలేరు, యాదగిరిగుట్ట ఎంపీపీలు అశోక్, చీర శ్రీశైలం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం పద్మ, నియోజకవర్గం పరిధిలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో విచారణ

### ఇద్దరు అధికారులు ఆబ్సెంట్.. ఎమ్మార్వోకు షోకాజ్ నోటీసులు



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో వేణుమాధవరావు

**ఆత్మకూర్(ఎస్),26,మార్చి,ప్రభాతవార్త:** మామూళ్ల మత్తులో రెవెన్యూ కార్యాలయం, ఇసుక అక్రమ రవాణా,సమయపాలన పాటించని రెవెన్యూ కార్యాలయంపై గత రెండు రోజులుగా పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన కలెక్టర్ విచారణ చేపట్టాలని ఆర్డీవో వేణుమాధవరావును ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆత్మకూరు ఎస్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో విచారణ చేపట్టారు.ఆయన తహసీల్దార్ కార్యాలయానికి ఉదయం 10గంటలకు చేరుకున్నారు.10:30 వరకు తహసీల్దార్ సర్వేయర్, సీనియర్ అసిస్టెంట్ కార్యాలయానికి రాకపోవడం తో వారికి అటెండెన్స్ రిజిస్టర్‌లో ఆబ్సెంట్ వేశారు. తహసీల్దార్‌కు ఫోన్ చేయగా, 11:15 నిముషాలకు కార్యాలయానికి రావడంతో ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయ సిబ్బందిని ఒకరి తరువాత ఒకరిని ఆలస్యానికి కారణం ఏమిటని ఆరా తీశారు.ఇకనుండి 10గంటల 30 నిముషాల తరువాత కార్యాలయానికి వచ్చినట్లయితే వారిపై తగిన చర్యలు ఉంటాయిని సిబ్బంది ద్వారా లిఖితపూర్వకంగా రాయించుకున్నారు. మండలంలో అక్రమంగా ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఇసుక తరలింపు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బొప్పారం గ్రామంలో సర్వే నెంబర్ 101లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణలను పరిశీలించి వెంటనే నిలిపివేయాలని తహసీల్దార్‌ను అదేశించారు. అక్రమ నిర్మాణాలు జరుగకుండా చూసుకోవాలన్నారు. మామూళ్ల మత్తులో తహసీల్దార్ కార్యాలయంపై విచారణ చేపట్టి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.తహసీల్దార్ వినోద్‌కుమార్‌ఖు షోకాజ్ నోటీసు అందజేసి 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రకుమార్, సర్వేయర్ బూర వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్న బీజేపీని ఓడించండి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




**భువనగిరి ప్రభాతవార్త:** పార్లమెంట్ నియోజకవర్గంలో నిరంతరం పేదల కోసం పోరాడే సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థిగా భువనగిరి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న జహంగీర్‌ను గెలిపించాని పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి పట్టణంలో ఏఆర్ గార్డెన్‌లో ముదిరెడ్డి సుధాకఱన రెడ్డి అధ్యక్షతన జరిగిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో తమ్మినేని వీరభరదం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసోకోచ్చి ఫ్యూడల్ పద్ధతలు ప్రవేశ పెట్టడం కోసం కృషి చేస్తుందని అన్నారు. దీని ద్వారా కుల, మత, ప్రాంత విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. దీనికి అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటికే సీఏఏ, పౌరసత్వ రద్దు, జ్యోతిష్య శాస్త్ర అమలు, విద్యా కాషాయికరణ, ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను భేదించడం, లొంగదీసుకోవడం, మేధావులను జైల్లల్లో పెట్టడం లాంటి వాటిని బలవంతంగా అమలు చేస్తుందన్నారు. బీజేపీ గత ఎన్నికల ముందు రైతులను రెట్టింపు ధనవంతులను చేస్తామని చెప్పిందన్నారు. నల్ల డబ్బును బయటికి తీసి దేశ ప్రజల ఖాతాల్లో ప్రతి ఒక్కరికి 15 లక్షలు జమ చేస్తామని చెప్పిందన్నారు. కానీ బీజేపీ అధికారంలోకి వచ్చాక అవినీతికి చట్టబద్ధత కలిగించిందన్నారు. ఎలెక్ట్రోల్ బాండ్స్ రూపంలో రూ.1600 కోట్లలో రూ.800 కోట్లు బీజేపీకి చేరాయన్నారు. ఈ ఎలెక్ట్రోల్ బాండ్స్ చట్ట విరుద్ధమైనవని సిపిఎం పోరాడిందన్నారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటికి వచ్చిందన్నారు. విద్యా రంగానికి కేవలం 0.4శాతం మాత్రమే నిధులు కేటాయించారని, విద్యను పూర్తిగా ప్రైవేటికరణ చేశారన్నారు. ఆకలి శుచిలో మనదేశం 111 స్థానంలో ఉందన్నారు. లిక్కర్ కేసులో బీజేపీకి ఆరవిండో పార్మా కంపెనీ అధినేత శరత్ చంద్రారెడ్డి ద్వారా రూ.60కోట్ల ముడుపులు ముట్టాయన్నారు. నాడు వ్యాపారస్తులు వేరు రాజకీయ నాయకులు వేరుగా ఉండేవారని అన్నారు. కానీ నేడు వ్యాపారస్థులే రాజకీయ నాయకులుగా మారారన్నారు. వేల కోట్ల రూపాయలు అధిపతులు పోటీ చేస్తున్నారని, వారు ఇంకా ఎక్కువ సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తారన్నారు. అందుకే నిరంతరం నిజాయితీగా నికరంగా ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జహంగీర్‌ను ఈ ఎన్నికల్లో నిలబెట్టామని, ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డిలు మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ సిపిఎం చేసిన పోరాటాలు తెలుసన్నారు. సిపిఎం పోరాటాల ఫలితంగా పేదలకు భూములు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు. నేడు ప్రజలు అనుభవిస్తురన్నారు. నకిరేకల్, ఇబ్రహీంపట్నం, జనగామ, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గెలిచి ప్రజల కోసం పనిచేసారన్నారు. భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన 2009 ఎన్నికల నుండి సీపీఎం పోటీ చేస్తుందన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో సిపిఎం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి, రంగారెడ్డి, సూర్యాపేట, జనగామ, సిద్దిపేట సిపిఎం జిల్లా కార్యదర్శులు కాడిగళ్ల భాస్కర్, మల్లు నాగార్జున రెడ్డి, మోకు కనకరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, కొండమడుగు నర్సింహ చారి, ఐలయ్య, బట్టుపల్లి అనురాధ, పైళ్ల ఆశయ్య, ఎంవి రమణ, డబ్బికార్ మల్లేశం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దొనూరి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటుపై అవగాహన కలిగి ఉండాలి

### 5కే రన్‌లో జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్




**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** మీ భవిష్యత్తు బాగుండాలంటే నైతిక ఓటు వేసి మంచి నాయకున్ని ఎన్నుకోండి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పిలుపు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మనదే అని, కుల, మత, లింగభేదం తేడా లేకుండా రాజ్యాంగం అందరికి సమానంగా ఓటు హక్కును కల్పించిందని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుదన్నారు. పలాన వారికి వేయాలని ఎవరో చెప్తే మీరు ఓటు వేయెద్దని, మీ ఆత్మ సాక్షిగా నైతిక ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలో నైతిక ఓటింగ్ పై నాగార్జున కళాశాల మైదానం నుండి స్థానిక గడియారం సెంటర్ వరకు నిర్వహించిన 5కే రన్‌ను జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె స్థానిక గడియారం సెంటర్లో మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఈ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటర్లుకు, దివ్యాంగ ఓటర్లకు హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించిందని, హోమ్ ఓటింగ్ వేయాలనుకునే ఓటర్లు ఫామ్-12డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, లేదా సాక్ష్యం యాప్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందిని తెలిపారు. విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ పుల్లారావు, డిఎన్‌డిఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సర్పంచులకు కష్టాలు, నష్టాలు తెచ్చిపెట్టిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం

రాజాపేట ప్రభాతవార్త:

గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రము, కేంద్రము గ్రామపంచాయతీ రావలసిన పెండింగ్ బిల్లు విషయంలో గత ప్రభుత్వం మొండి వైఖరి కారణంగా అనేకమంది బడుగు సర్పంచులు ఎస్సీ, ఎస్టీలు లక్షలాది రూపాయల అప్పు తెచ్చి ప్రభుత్వం నిర్భంధం చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపించి కష్టాలు నష్టాలకు గురి చేశారని తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సర్పంచుల కష్టాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన పాదయాత్రలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే విడతల వారీగా నిధులు ఇస్తామని చెప్పి గడిచిన వంద రోజుల నుండి ఒక్క రూపాయి ఇవ్వకపోగా గత ప్రభుత్వం చేసిన తప్పు అని ఎత్తు చూపుతున్నారన్నారు. ఇట్టి విషయంలో ప్రభుత్వం పది రోజుల్లో నిర్ణయం తీసుకోకపోతే ప్రతి పార్లమెంటు పరిధిలో 100 మంది తగ్గకుండా ఎన్నికలు పోటీ చేస్తామని రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్



రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తాజా మాజీ సర్పంచులు పంబ కర్ణాకర్, ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, మెండు వెంకటరెడ్డి, మడవత్ దేవి రాముల నాయక్, ఠాకూర్ ధర్మేందర్ సింగ్, జూకంటి మమత బాలస్వామి, ఇంజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన జర్నలిస్టులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని పలు సమస్యలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి జర్నలిస్టులు తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరారు. మంగళవారం భువనగిరిలోని న్యూ దీప్తి హోటల్‌లో నియోజకవర్గస్థాయి విలేకరులతో ప్రజా పాలనకు 100 రోజులు ప్రజానాయకుడికి 100 ప్రశ్నలు అనే సమావేశంలో రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ మాట్లాడారు. రాజాపేట మండల కేంద్రంలోని రాజులనాటి గడికోటను పురవస్తు శాఖ ద్వారా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మార్చాలని, అన్ని గ్రామాలకు రోడ్లు బస్సు వసతి కల్పించాలని, గొలుసు కట్టు చెరువులు కాలువల ద్వారా నింపేలా చూడాలని, తపస్ పల్లి లేక గంధమల్ల చెరువులను రిజర్వాయర్లుగా మార్చి రాజాపేట మండలానికి సాగునీరు అందించాలని, జూనియర్ ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని, రియల్ ఎస్టేట్ మాఫియాపై స్పందించాలని, ప్రభుత్వ అటవీ భూములను రక్షించాలని, రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని, కుర్రారం కొత్తచెరువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అక్రిడేషన్ కార్డు సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ ప్లాట్లు ఇవ్వాలని, రాజాపేట బస్టాండు వినియోగంలోకి తీసుకురావాలని, ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు అన్ని ప్రభుత్వ కార్యాలయంలోని ఉద్యోగులు సకాలంలో హాజరు అయ్యేలా



చూడాలని, సమాచార హక్కు చట్టం ప్రకారంగా అడిగిన వివరాలను నిర్దేశించిన కాలంలో ఇవ్వాలని, కొత్త గ్రామపంచాయతీలలో రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని, బీటీ రోడ్లపై కల్వర్టులు రోడ్డు డ్యాములు వెంటనే పూర్తి చేయాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా మందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయాలని, అర్హులందరికీ 6 గ్యారంటీ పథకాలు అందజేయాలని ఉప్పల రమేష్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ పూర్తి సమస్యలు ఒకటొకటిగా పరిష్కరించి పూర్తి చేయనున్నట్లు బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు

# ధర్మభిక్షం సేవలు మరువలేనివి

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ ధర్మభిక్షం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరువలేనివని, గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ కొనియాడారు. మండల కేంద్రంలో గీతా పనివారల సంఘం ఆధ్వర్యంలో రెడ్డి గట్టు శేషయ్య నగరిలో మంగళవారం బొమ్మగాని ధర్మపక్షం 13వ వర్ధంతిని సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తాటి ఈత వన పెంపకానికి 5 ఎకరాల జీవోలు సాధించి గీతా కార్మిక కుటుంబాలలో వెలుగులు నింపాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా పనివార సంఘం నాయకులు గడ్డం అంజయ్య గౌడ్, గధగాని మాణిక్యం, లోడ యాదగిరి, తండా రాములు, బొలగాని లక్ష్మీనారాయణ, గాజుల స్వామి, గాదగాని నర్సింలు, వంగల స్వామి, గాజుల వెంకటేష్, తండా మల్లేష్, వంగాల మల్లేష్, గడ్డం రమేష్, బోలగాని మోహన్, వంగాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధర్మభిక్షం గౌడ్ వర్ధంతి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లగొండ జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 13వ వర్ధంతిని స్థానిక గౌడ సంఘం కార్యాలయంలో ఆత్మకూర్(ఎం) గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, గౌరవ అధ్యక్షులు గడ్డం దశరధ గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగ వెంకన్న గౌడ్, కోశాధికారి రంగ స్వామి గౌడ్, డైరెక్టర్ కృష్ణమూర్తి తదితరులు నిర్వహించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శంకర్ కంటి ఆసుపత్రి, నానక్ రామ్ గూడ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష క్యాంప్ నిర్వహించినట్లు డాక్టర్ మోజెస్ రాజ్ తెలిపారు. మంగళవారం 103 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 22 మందికి శాస్త్ర చికిత్సలు అవసరమని, వారికి శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని, ఔట్ రీచ్ మేనేజర్ బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తలమిక్ ఆఫీసర్ ఉమ, సూపర్వైజర్లు భాగ్యమ్మ, సుగుణ, ఇతర ఆరోగ్య సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూరు మండల పరిధిలోని వర్టూర్ గ్రామంలో అనారోగ్యంతో టెంట్ హైస్ ఓనర్ ఆడెపు అంజయ్య మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు కమిటీ తరపున రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్మజాల యాదయ్య, బొలగాని లక్ష్మీనారాయణ, బొలగాని సత్యనారాయణ, బైరపాక స్వామి, చీరాల మల్లేష్, గుర్రాల నరసింహ, సాధుల శ్రీకాంత్, గంధమాల చంద్రయ్య, సీసా ఇస్తారి, కానుగుల ఉమేష్, బొట్ల రమేష్, ఆడపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సాంబశివుని 13వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

వలిగొండ ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ మావోయిస్టు కునపూరి అయిలయ్య అలియాస్ సాంబశివుని 13వ వర్ధంతిని మండలంలోని ఆయన స్వగ్రామం దాసిరెడ్డి గూడెం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, నాయకులు పడమటి మమత నరేందర్ రెడ్డి, కోమిరేల్లి సంజీవరెడ్డి, డేగల పాండరి, మాద శంకర్ గౌడ్, దామోదర్ రెడ్డి, అయోధ్య యాదవ్, కునపూరి స్వర్ణలత, నారి మల్లేశం, కునపూరి శ్రీశైలం, కాసాని వెంకటేశం, దంతూరి నరేష్, మల్లారెడ్డి, వీరస్వామి, సాయి, రామకృష్ణ, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

